RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 || సంచిక : 12 || గుంటూరు || శుక్రవారం, మే 16, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12



'వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి

## వస్తుందనే భయం

- రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకురాకపోగా, ఉన్న పరిశ్రమలపై కుట్రలు
- ఏడాది కూటమి పాలన రాష్ట్ర ప్రజలకు చీకటి రోజులనే మిగిల్చింది
- ఈ ఏడాది పాటు చంద్రబాబు పాలనను చూస్తే బాధ కలుగుతోంది
- ఎన్నికలకు ముందు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారు.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి

# వేగంగా అడుగులు



- 19 ప్రాజెక్టులు.. రూ. 33 వేల కోట్ల పెట్టుబడులు
- నూతన పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి
- ఎస్.ఐ.పి.బి సమావేశంలో సీఎం చంద్రబాబు
- టూరిజం సెక్టార్‌లో హొటళ్లు, రూముల కొరత ఉంది
- పెద్దఎత్తున హొటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది
- 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యం.


**అమరావతి**

రాష్ట్రంలో కొత్తగా 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్.ఐ.పి.బి సమావేశంలో ఆమోదం తెలిపినట్లు సీఎం చంద్ర బాబు నాయుడు వెల్లడించారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 6వ ఎస్ఐపిబి సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు మాట్లాడుతూ... 'రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకు వచ్చి ఒప్పం దాలు చేసుకున్న సంస్థలు... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలి. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలి. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్ర స్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. తద్వారా ఏ ప్రాజెక్టు ఏ స్థాయిలో ఉంది అనేది తెలుసుకోవచ్చు. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ రావాలి. ఎస్ఐపిబి సమావేశాల్లో - మిగతా3లో



## పీఓకేను అప్పగించకుంటే మరిన్ని యుద్ధాలు

- కేంద్రమంత్రి రాందాస్ అథవాలే
- పీవోకేను భారత్‌లో విలీనం చేయాలని
- ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం పాక్‌కు గుణపాఠం చెప్పిందని ప్రశంస
- వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి
- కాశ్మీర్ అంశంలో మూడో వ్యక్తి జోక్యం అనవసరమని స్పష్టీకరణ



## నిద్రపోనివ్వకుండా రహస్యాలు అడిగి: పాక్ చెరలో బీఎస్ఎఫ్ జవాన్‌కు వేధింపులు

- కస్టడీలో ఉండగా బీఎస్ఎఫ్ జవాన్‌ను పాక్ అధికారులు దూషించి, వేధించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి
- వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం

## కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసు



- భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్
- భారత్ కేవలం పీవోకే, టెర్రరిజం గురించి మాత్రమే మాట్లాడుతోంది
- సింధూ జలాల నిలిపివేతపై యథాతథ స్థితి కొనసాగుతోంది
- ఉగ్రవాదులకు మౌలిక వసతులు కల్పించే వ్యవస్థను రుపుమాపాలి"

భూసర్వేతో చిన్న, సన్నకారు రైతులకు

# ఎంతో ప్రయోజనం



- భూమి అంటే మన దేశంలో గౌరవం, సెంటిమెంట్
- భూ వివాదాలు ఏళ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉంటున్నాయి
- "సుమారు వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న భూముల సర్వే కాబట్టి జాగ్రత్తగా చేయాలి
- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు**

భూమి అంటే మన దేశంలో గౌరవం, సెంటిమెంట్ అని.. ఆర్థిక భరోసా ఇస్తుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని ఐటీసీ హొటల్‌లో 'భూముల రీసర్వే–భూ రికార్డుల డిజిటలైజేషన్'పై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన కార్యశాల ప్రారంభించి మాట్లాడారు. భూ వివాదాలు ఏళ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉంటున్నాయని.. దీని వల్ల యజమానులు చాలా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అమెరికాలో ప్రజల ఇళ్లు, భూమి వద్దకే అధికారులు వచ్చి రిజిస్ట్రేషన్ చేసి వెళ్తారని వివరించారు. "సుమారు వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న భూముల సర్వే కాబట్టి జాగ్రత్తగా చేయాలి. సిబ్బంది కొరత, నిధులు సమస్య అధిగమించటంపై దృష్టి సారించాం. నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచిస్తున్నాం. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. - మిగతా3లో

## టర్కీకి జామియా మిలియా ఇస్లామియా షాక్

- ఆ సంస్థలతో ఒప్పందాల నిలిపివేత
- టర్కీ విద్యా సంస్థలతో ఒప్పందాలు నిలిపివేసిన జామియా మిలియా ఇస్లామియా
- జేఎన్‌యూ బాటలోనే టర్కీపై చర్యలు తీసుకున్న విశ్వవిద్యాలయం
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్‌కు టర్కీ మద్దతే అందుకు కారణం
- దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' ప్రచారం... టర్కీ నుంచి దిగుమతుల నిలిపివేత





## దేశ ప్రధానిని పొగిడితే తప్పేంటి?

- కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ శశిథరూర్
- నేను ఒక భారతీయుడిగా మాత్రమే ప్రధాని మోదీని పొగిడాను

మహిళల్లో అహల్య భాయి

## ధైర్యాన్ని నింపారు



- బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- మహిళల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అహల్య భాయి హొల్కర్ చట్టసవరణలు చేశారు
- భర్త ఆస్తిలో.. ఆ భార్యకు హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకువచ్చారు

**విజయవాడ**

ఆర్థిక శక్తిగా భారతదేశాన్ని తీసుకెళ్లాలంటే మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అలాంటి ఆలోచనలు ఆనాడు అహల్య భాయి హొల్కర్ ఆలోచించి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేశారని చెప్పారు. పరిశ్రమలకు పెట్టుబడులు రావాలంటే ఇలాంటి - మిగతా3లో



## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఏంటి?

- సంచలనంగా ద్రౌపది ముర్ము ప్రశ్నలు!
- రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు నిర్దేశిస్తాయా?.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి?.
- రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా?

# సంపాదకీయం

## ట్రంప్ మధ్యవర్తిత్వ వ్యాఖ్యలు...

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి అంతర్జాతీయ సంబంధాల్లో వివాదాస్పద ప్రవర్తనలో ఇమిడి ఉంది. ట్రంప్ దౌత్య అతిక్రమణలు, అవమానకరమైన భాష, భారత్‌పాకిస్తాన్ వివాదంలో అనవసర జోక్యం, ధనిక దేశంగా లేదా సైనికశక్తి బలంగా ఉన్న దేశానికి ప్రపంచ పోలీసుగా వ్యవహరించే హక్కు ఉంటుందా? అనే ప్రశ్నలను లేవనెత్తుతుంది. ట్రంప్ బహిరంగ వ్యాఖ్యలు తరచుగా అనభ్యత, అవమానం దిశగా దిగిజారుతుంటాయి. స్నేహితులు, శత్రువులు అనే విచక్షణ లేకుండా నిర్లక్ష్యంగా మాటలు మీరుతుంటారు. వాణిజ్య చర్చల్లో కెనడా, మెక్సికోలను అమెరికాను వాడుకునే దేశాలుగా పేర్కొన్నారు. సుంకాలతో బెదిరించి సన్నిహిత స్నేహ దేశాలతో సంబంధాలను దెబ్బతీశారు. యూరోపియన్ మిత్రదేశాలను అమెరికా సైనిక రక్షణపై ఆధారపడే ఉచిత సవారీదారులు అంటూ ఎగతాళి చేసి, నాటో దేశాలలో విశ్వాసాన్ని క్షీణింప జేశారు. ఆసియాలో ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్- ఉన్‌ను లిటిల్ రాకెట్ మాన్ అని హేళన చేసి, తర్వాత పొగడ్తలకు దిగడం దక్షిణ కొరియా, జపాన్‌ను గందరగోళానికి గురిచేసింది. ఇటువంటి పరుషమైన భాష వారి సహకారాన్ని పెంపొందించకపోగా మిత్రదేశాలను దూరం చేసింది. ట్రంప్ వ్యక్తి గత అహంకారం అమెరికా నైతిక ప్రతిష్టను గౌరవాన్ని తగ్గిస్తుంది. ఎక్స్‌లోని పోస్టులు ట్రంప్‌ను హిందీ సినిమాలో విలన్‌తో పోల్చాయి. ఆయన భాష ప్రపంచ నాయకుడి హోదాకి తగని విధంగా ఉందని అనేక దేశాల విజ్ఞులు విమర్శించారు. ఒక్క మాటలో చెప్పాలంటే 'అమెరికా గొప్పతనం' ట్రంప్ (పిచ్చోడి చేతిలో రాయిలా) తయారయింది. ఆయన నిలకడలేని మాటలు, ప్రవర్తన విదూషకుడిని తలపిస్తాయి. కశ్మీర్ విషయంలో ట్రంప్ అసంబద్ధ దౌత్యం స్పష్టంగా కనిపిస్తుంది. మొన్న ఆయన కశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం చేయగలనని, భారత ప్రధాని నరేంద్ర మోడీ తన సహాయం కోరారని పేర్కొన్నారు. భారత్ ప్రభుత్వం ఈ వాదనను ఖండించింది. ఇటీవల 2025 మేలో భారత్ ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్ ప్రతిస్పందనలతో ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' లో రెండు దేశాలు తన జోక్యంతో కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించారు. ఈ వాదన ఆయన పాత్రను అతిశయోక్తిగా ప్రజలు అనుకుంటున్నారు. ఆయన మాటలు ద్వైపాక్షిక చర్చల గతిశీలతను పట్టించుకోలేదు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అనే విషయం మరచి అసందర్భంగా మాట్లాడటం హద్దు మీరటమే. మూడోపక్ష మధ్యవర్తిత్వాన్ని తిరస్కరిస్తున్నట్లు భారత్ స్థిరంగా ఏనాడో చెప్పింది. ఇప్పటికీ చెబుతోంది. ట్రంప్ కశ్మీర్ సమస్యను పరిష్కరిస్తాను అనే అనవసర ప్రతిపాదన భారత్ సార్వభౌమాధికారాన్ని అగౌరవ పరిచినట్టే. ఆయన మాటలు పాకిస్తాన్‌కు ఊతం ఇచ్చినట్లు అవుతుంది. 'ఎక్స్'లో నెటిజన్లు ట్రంప్ అతిగా జోక్యం చేసుకోవడాన్ని ఘాటుగా దుయ్యబట్టారు. కశ్మీర్ చరిత్రను సరిగ్గా అర్థం చేసుకోకుండా ఏదిపడితే అది మాట్లాడటం వదురుబోతు లక్షణంగా విమర్శించారు.

ట్రంప్ జోక్యం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించటమే. భారత సార్వభౌమాధికారాన్ని ధిక్కరించటమే అవుతుంది. అమెరికా ఆర్థికంగా బలమైన దేశం కావచ్చు. అలాగే సైనికశక్తి కూడా గొప్పగా ఉండవచ్చు. అంతమాత్రం చేత ఇతర దేశాల అంతర్గత లేదా ద్వైపాక్షిక వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు, అధికారం ఆయనకు లేదు. అమెరికాకు ధనం, ఆయుధాలు, అణుబాంబులు ఉన్నంత మాత్రాన ట్రంప్‌కు ప్రపంచపై పోలీసు అధికారాన్ని ఇవ్వవు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో సార్వభౌమాధికారం గల దేశాల స్వయం పరిపాలనను గౌరవించమని చెబుతుంది. అన్ని సార్వభౌమత్వం గల దేశాలు సమానమే. చిన్నదేశం అయినా, పెద్దదేశం అయినా సమానం హోదాను కలిగి ఉంటాయి. కాల్పుల విరమణకు ఒప్పుకోకపోతే భారత్, పాకిస్తాన్‌తో వాణిజ్యాన్ని నిలిపివేస్తానని ట్రంప్ బెదిరించటం చెల్లదు. అమెరికా బలవంతపు వ్యూహాలు, చర్యలు ఉద్రిక్తతలను పరిష్కరించకపోగా మరింత పెంచుతాయి. దేశాల మధ్య గల స్నేహ, సహకార సంబంధాలను దూరం చేస్తాయి. అమెరికా పెద్దన్న నాయకత్వ హోదాపై విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ట్రంప్ సుంకాల విధానాలు దౌత్య నిబంధనలను లెక్కచేయని వైఖరిని చూపిస్తాయి. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్‌లపై సుంకాలు విధించడం లేదా బెదిరించడం ద్వారా ప్రపంచ వాణిజ్య యుద్ధ భయాలను రేకెత్తించారు. ఇతర దేశాలు అమెరికా మార్కెట్‌ను దోపిడీ చేస్తున్నాయని ఆయన అర్థం లేని ఆరోపణలు వర్తక, వాణిజ్యం పరస్పర ప్రయోజనాలను విస్మరిస్తుంది. మిత్ర దేశాలను శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది ఆర్థిక స్థిరత్వాన్ని భంగం చేస్తుంది, అమెరికా నమ్మకమైన భాగస్వామిగా ఉన్న ఖ్యాతిని దెబ్బతీస్తుంది. ట్రంప్ అమెరికా ఫస్ట్ విధానం అమెరికా యువతకు ఆకర్షణీయ నినాదంగా ఉన్నప్పటికీ, ఇతర దేశాలను అమెరికాకు దూరం చేస్తుంది. పర్యావరణం సమతుల్యత, భద్రత వంటి అంశాల్లో నిధులు రద్దు చేసి, సభ్యత్వం, సహకారాన్ని అందించని ఆయన నిర్ణయాలు ప్రపంచ దేశాలను ఇబ్బందిపెడుతున్నాయి. అమెరికాను మళ్లీ గొప్పగా చేస్తానని ట్రంప్ చెప్పడం మంచిదే. గొప్ప ఆదర్శమే అందరూ ఆ లక్ష్యాన్ని గౌరవిస్తారు. అయితే అందుకు అనుసరించే పద్ధతులు కూడా ఆదర్శంగా ఉండాలి. అంతేగానీ విడ్డూరంగా ఉండకూడదు. ఆయన చర్యలు మిత్ర దేశాలను దూరం చేసుకొనే విధంగా ఉన్నాయి. ఆయన ప్రవర్తనతో అమెరికా కు శత్రువులను పెంచుతుంది. మిత్రదేశాలు మధ్య విభజన జరుగుతుంది. ట్రంప్ దౌత్యవైఫల్యాలు ఆయన ఆక్షేపణీయ మాటల నుండి వస్తున్నాయి.

భారత్– పాకిస్తాన్ ద్వైపాక్షిక వివాదాల్లో అనవసర జోక్యం తగదు. ప్రపంచ నాయకత్వంపట్ల లోతైన అవగాహనను ఆయన పెంచుకోవాలి. కశ్మీర్ విషయంలో పూర్వచరిత్ర తెలియని ఆయన మాటలు అర్థం లేనివి. అమెరికా ఆర్థికశక్తి, ఆయుధ శక్తితోనే పెద్దరికం రాదు. ఆయన మాటలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా లేవు. ఆయన బలప్రదర్శన, ఒత్తిళ్లు సమర్థనీయం కావు. ఆయన మాటలు దేశాల సార్వభౌమాధికారాన్ని అగౌరవపరిచాయి. సున్నితమైన భౌగోళిక సమస్యలను సంక్లిష్టం చేశాయి. ప్రపంచాన్ని శాసించే అధికారం కేవలం ధనం లేదా ఆయుధాలతో రాదు, పరస్పర గౌరవం, సహకారం, మర్యాద ద్వారా లభిస్తుంది. ట్రంప్ నిరంతరం ఈ లక్ష్యాలను, విలువలను దెబ్బ తీశారు.

అమెరికా తన గౌరవాన్ని పునరుద్ధరించాలి అంటే, విభజన, ఆధిపత్య వైఖరిని వదిలి, పరస్పర గౌరవం, సమన్వయంతో కూడిన దౌత్యాన్ని అనుసరించాలి.

# ఆవిష్కరణల కాంతిలో విశ్వమానవ ప్రగతి

తూర్పున ఉదయించే కాంతి రేఖలు మనకు ప్రతీ రోజూ నవశకానికి స్వాగతం పలుకుతుంది. తూర్పు దిక్కున అరుణారుణ కాంతులు మెల్లగా వ్యాపిస్తుంటే, అది కేవలం ప్రకృతి రమణీయమైన దృశ్యం మాత్రమే కాదుబీ మానవజాతి అనంతమైన ప్రగతి పథానికి అది శుభసూచకం. కాంతి కేవలం ఒక భౌతిక దృగ్విషయం మాత్రమే కాదు. ఇది నూతన ఆలోచనలకు, ఊహలకు, సృజనాత్మక ఆవిష్కరణలకు ఊపిరినిచ్చే ఒక అక్షయ శక్తి. కాంతి, ఈ విశ్వంలోని ప్రాథమిక శక్తి, కేవలం మన కంటికి గోచరించే ప్రకాశం కాదు. ఇది శాస్త్ర, సాంకేతిక, వైద్య, వ్యవసాయ, సమాచార, పర్యావరణ రంగాలలో ఊహించని విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం, అసమానత్వం, ఆహార కొరత, వాతావరణ మార్పు వంటి పెను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కాంతి ఆధారిత సాంకేతికతలు ఒక దిక్సూచిలా, ఒక ఆశాకిరణంలా పని చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం మే 16న జరుపుకునే అంతర్జాతీయ కాంతి దినోత్సవం మన జీవితాల్లో కాంతి ప్రాముఖ్యతను మరింత లోతుగా గుర్తుచేస్తుంది. 2025వ సంవత్సరం థీమ్ అయిన 'కాంతి, ఆవిష్కరణ, సమాజం' అనేది ఈ ప్రాముఖ్యతను మరింతగా విశదీకరిస్తుంది. కాంతి బహుముఖ ప్రజ్ఞను మన ముందుంచుతుంది. ఈ థీమ్ శాస్త్రీయ పరిశోధనల పురోగతి, సాంకేతిక ఆవిష్కరణల విశిష్టత, సమాజ సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో కాంతి ఆధారిత సాంకేతికతల అనితరసాధ్యమైన పాత్రను నొక్కి చెబుతుంది. విభిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను కాంతి శాస్త్రం, సాంకేతికత యునెస్కో లక్ష్యాలైన శాంతి, సమానత్వం, విద్యను ఎలా సాధించగలదో తెలిపే విభిన్న కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనమని స్ఫూర్తినిస్తుంది, ప్రోత్సహిస్తుంది. కేవలం ఒక శతాబ్దం క్రితం ఊహించలేని లేజర్ల ఆవిష్కరణ నుండి నేటి అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీల వరకు, కాంతి శాస్త్రం మానవ మేధస్సు అద్భుతమైన విజయాలకు, పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్, టెక్నాలజీ సంవత్సరంతో కూడా అనుసంధానించబడి ఉండటం, ఈ అంశం సమకాలీన ప్రాముఖ్యతను మరింతగా చాటుతోంది. నేడు మానవ సమాజం అనేక సంక్లిష్టమైన, అంతర్లీన సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్రపరిణామాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాలు అసమానతలు, ప్రపంచవ్యాప్తంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఉన్న అవరోధాలు కొన్ని ముఖ్యమైనవి. ఈ క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా స్థిరంగా అధిగమించడానికి కాంతి ఆధారిత ఆవిష్కరణలు ఒక శక్తివంతమైన సాధనంగా, ఒక ఆశాజనకమైన మార్గంగా ఆవిర్భవిస్తున్నాయి. శక్తిని మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి వినియోగించడానికి నూతన, పర్యావరణ అనుకూల లైటింగ్ టెక్నాలజీలు నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నాయి. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాలలో కాంతి ఆధారిత సాంకేతికతల అనువర్తనాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ రంగంలో 'అగ్రి–ఫోటోనిక్స్' ద్వారా పంటల దిగుబడిని గణనీయంగా పెంచడం, నీటి వినియోగాన్ని హేతుబద్ధీకరించడం, హానికరమైన తెగుళ్ళను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నియంత్రించడం సాధ్యమవుతోంది. వైద్య రంగంలో, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఇమేజింగ్ టెక్నిక్‌లు కచ్చితమైన లేజర్ ఆధారిత చికిత్సా విధానాలు వ్యాధులను మరింత ముందుగా మరింత కచ్చితంగా గుర్తించడానికి సమర్థవంతంగా నయం చేయడానికి సహాయపడుతున్నాయి. ఇది రోగుల వేగవంతమైన పునరుద్ధరణకు దోహదం చేస్తోంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో, కాంతి వేగంతో అపారమైన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసే ఆప్టికల్ ఫైబర్‌లు ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా అనుసంధానిస్తున్నాయి. విద్యారంగంలో కాంతి ఆధారిత సాంకేతికతలు బోధనా పద్ధతులను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా తద్వారా మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్నాయి.

ఈ స్ఫూర్తిదాయకమైన అంతర్జాతీయ కాంతి దినోత్సవం సందర్భంగా, కాంతి అపారమైన శక్తిని దాని ఆధారిత సాంకేతికతల విశిష్టమైన ప్రాముఖ్యతను మనమందరం గుర్తెరుగుదాం. ముఖ్యమైన ఆవిష్కరణలు కేవలం ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగశాలలకు లేదా ప్రత్యేక పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు. వాటి విస్తృత ప్రయోజనాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి వర్గానికి అందుబాటులోకి రావాలి. విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధి వంటి కీలక రంగాలలో కాంతి ఆధారిత ఆవిష్కరణలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా, మనం మరింత సమతా పూర్వకమైన, అభివృద్ధి చెందిన మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించగలము. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు విధాన రూపకర్తలు ఒక ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసి, కాంతిని మరింత సమర్థవంతంగా, సృజనాత్మకంగా ఉపయోగించుకునే మార్గాలను అన్వేషిద్దాం. తద్వారా, మనం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించగలము. కాంతిని ఆవిష్కరణలకు మార్గదర్శకంగా, సమాజానికి వెలుగు దివ్వెగా నిలుపుదాం. ఈ కాంతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ప్రయత్నాలు భాగస్వామ్యం అమూల్యమైనవి. కలిసి సాగుదాం, కాంతివంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

# అలుపెరుగని పోరాట యోధుడు

యజుర్వేద శాఖీయులు అయిన పేరేప వంశజులు శ్రీకాకుళానికి ఇరవై కిలోమీటర్ల దూరంలోని పేరేప గ్రామ పరిసరాలలో పురోహితులుగా కాక, దేవాలయ ప్రతిష్ఠలు, కళ్యాణాలు చేయించే వేద పండితులుగా పేరెన్నిక గన్నారు. అలాంటి సనాతన వైదిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, పక్కా కమ్యూనిస్టుగా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు పేరేప మృత్యుంజయుడు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆ త్యాగమూర్తి వర్ధంతి సందర్భంగా, లభ్యం అవుతున్న సమాచారం ఆధారంగా గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. పేరేప మృత్యుంజయుడు (అక్టోబర్ 5, 1914 – మే 16, 1950) భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో పేరేప వెంకట సుబ్బయ్య, మహా లక్ష్మిలకు 1914, అక్టోబర్ 5 న జన్మించారు. ఆచంటలో మాధ్యమిక పాఠశాల చదువయ్యాక ధవళేశ్వరం వెళ్లి మేనమామ మొక్కపాటి శేషయ్య ఇంట్లో ఉంటూ రాజమండ్రి ప్రభుత్వ మోడల్ సెకండరీ స్కూలులో చదివి, చదువయ్యాక (1933– 34లో) పి.డబ్ల్యు.డిలో రోజు కూలికి మేస్త్రీగా పని చేశారు. 1925 ప్రాంతంలో భానుమతి (1917)ని వివాహ మాడారు. 1936లో నెక్కంటి నరసింహారావు, మీరా లతో పాటు కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న మీరాతో పాటు బస్సు కార్మికులను సంఘటిత పరచే కార్యక్రమం చేపట్టారు. 1941–42 ప్రాంతంలో యంవియన్ కపర్దీని కూడా మోటారు కార్మిక సంఘ నిర్మాణంలో పాల్గొనేందుకు ప్రోత్సహించారు. 1937–39 కాలంలో కాళీపట్నం రైతుల పోరాటానికి నాయకత్వం వహించిన అల్లూరి సత్య నారాయణ రాజు, ఉద్దరాజు రామం లతో కలిశారు. 1940–42 కాలంలో చినమల్లం గ్రామం వద్ద 60– 70 మంది పార్టీ కార్యకర్తలకు మృత్యుం జయుడు ప్రిన్సిపాలుగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో సైద్ధాంతిక శిక్షణతో బాటు, ఇందుకూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో కొంత మిలటరీ శిక్షణ కూడా యిచ్చారు. మృత్యుం జయుడు...వ్యవసాయ కూలీలతో ఆచంట నుంచి నరసాపురం తహశీల్దారు కార్యాలయానికి 1940లో ఆకలి యాత్ర నిర్వహించారు. 1940–42 మధ్య కొంత కాలం ఆయన జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఏలూరులో జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచి వారు ఆయనను అరెస్టు చేసి, స్థానిక జిల్లా సబ్ జైలులో 15 రోజులు రిమాండులో వుంచారు. 1944 – 45లో జైలు నుంచి విడుదల అయినాక పాలకొల్లులో కాపురం పెట్టారు. నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా వుంటూ, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా ఉన్నారు. అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామ మూర్తి, చలం మొదలగు కళాకారులను ప్రజానాట్య మండలిలోకి తెచ్చింది మృత్యుంజయుడే. నెక్కల పూడి సుబ్బాయమ్మ గారితో కలిసి అన్నా చెల్లెలు పాట (బెంగాలులో కరువు) వేదికల మీద పాడే వారు. చావుకు వెరవకురా అన్న పాట తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ తదితరులు చెపుతుండే వారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య లతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పోరాటానికి సహాయం కూడ గట్టడానికి పి.సి.జోషి, పుచ్చలపల్లి సుందరయ్యలు వచ్చి ఆయనతో చర్చలు జరిపారు. మృత్యుంజయుడు నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా వున్నారు. రెండవ ప్రపంచ యుద్ధపు చివరి రోజుల్లో బెంగాల్ లో భీకరమైన కరువు, తెలంగాణ రైతాంగ పోరాటం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల కటకట, దొంగ నిల్వలు, దొంగ రవాణా నివారణకు కృషి చేస్తూ, ఆకలి యాత్రలు నిర్వహించారు. బెంగాలు కరువు, తెలంగాణ పోరాటం గురించి అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామమూర్తి, చలం మొదలగు కళాకారులతో కలిసి, ప్రజానాట్య మండలి ప్రదర్శనలు ఇచ్చేవారు. నెక్కల పూడి సుబ్బాయమ్మతో కలిసి "అన్నా చెల్లెలు" పాట (బెంగాలులో కరువుకు సం బంధించి) వేదికల మీద పాడే వారు. "చావుకు వెరవ కురా" అన్న పాట వేదికల నుంచి గంభీర స్వరంతో పాడడమే కాక, తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ చెప్పేవారు. నిజంగా జీవితంలో కూడా ఆయన "చావుకి వెరవని" వ్యక్తి. 1945–46లో పాల కొల్లులో మునిసిపల్ కార్మికుల సమ్మె జయప్రదంగా జరగతంలో ఆయన పాత్ర ఉంది. 1946లోనే సాధారణ ఎన్నికలు జరిగిన క్రమంలో, పార్టీ అభ్యర్థి తరపున పోలింగు ఏజెంటుగా మోటారు సైకిలు మీద నరసాపురం అసెంబ్లీ నియో జకవర్గం అంతా తిరిగారు. భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య తెలంగాణ పోరాటానికి సహాయం కూడగట్టడానికి వెళ్ళిన సందరంగంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత, పి.సి.జోషి, పి.సుందరయ్యలు ప్రత్యేకంగా ఆయనతో చర్చలు జరిపారు. అంతకుముందు "ప్రజాశక్తి" వార పత్రిక, ద్వైవార పత్రికానున్న సందర్భంగా విరాళాలకి ప్రకటన వచ్చింది. ఆయన తనకి పెళ్లికి అత్తవారిచ్చిన వెండి మరచెంబు, కంచం అమ్మి పంపించారు. 1946లోనే మళ్లీ రహస్య జీవితం మొదలయింది. 1948లో గాంధీజీ హత్య తర్వాత మళ్లీ కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం జరిగింది. విజయవాడలో కమ్యూనిస్టు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల మధ్య ఘర్షణలు జరగగా, అరెస్టు అయి కైకలూరు సబ్ జైలులో దాదాపు 3 నెలలున్నాక తప్పించుకొని మళ్ళీ రహస్య జీవితంలోకి వెళ్ళారు. 1948లో పోలీసు చర్య తర్వాత తెలంగాణ లోనే కాక వెన్నుదన్నుగా వున్న కోస్తా ఆంధ్ర జిల్లాలలోనూ కమ్యూనిస్టు శ్రేణులు ఆత్మరక్షణ చేసుకొనే స్థితిలో పడ్డాయి. పార్టీ ఆదేశం ప్రకారం కామ్రేడ్స్ ఇతర ప్రాంతాలకి తరలి వెళ్ళారు. మృత్యుంజయుడు, సంకు అప్పారావు, మరి కొందరు, ఒరిస్సా వెళ్లేందుకు రాజమండ్రిలో ఒక రహస్య స్థావరానికి చేరారు. ఇంతలో స్థావరం యిచ్చిన వ్యక్తి ప్రభుత్వం యిచ్చే పారితోషికానికి ఆశపడి పోలీసులకి ఆచూకీ యిచ్చాడు. సుందరయ్య 'వీర తెలంగాణ విప్లవ పోరాటం– గుణపాఠాలు" ప్రకారం మిగతా వారిని పంపించి ఆయన ఖమ్మం ప్రాంతంలో పోరాట శ్రేణుల్లో చేరవలసి వచ్చింది. పట్టుబడిన వారందరూ చిత్ర హింసలకి గురయ్యారు. మృత్యుం జయుడు పట్టుబడిన కబురు తెలిసి అందరూ స్థావరం మార్చుకున్నారు. "మా స్థావరం ఆయనకు తెలుసు, వచ్చి మమల్ని కలుసుకోవలసి వుంది. ఆయన ఆ బాధలు భరించినందువల్ల మే బతికిపోయాం" అని రాజేశ్వరరావు, సుందరయ్య చెప్పేవారు. 1950 మే 16 బొమ్మూ రు మొట్ట దగ్గర చనిపోయినట్లు పత్రికల సమాచారం ఇచ్చాయి. కాల్చిన యస్.ఐ తనికెల సుబ్బారావు రిటైరైన తర్వాత... ఫొటోగ్రాఫర్ భూషణ్‌ను కలిసి, కానిస్టేబుళ్ళు మృత్యుంజయుని కాల్చడానికి నిరాకరించగా తాను కాల్చవలసి వచ్చిందని, ఆఖరి గుండు పేల్చే వరకూ ఆయన జయజయ నినాదాలు చేస్తూ నిలబడి వున్నారని చెప్పినట్లు సమాచారం. అప్పటి సహచరులు, కొరియరులు ఎందరో తమ పిల్లలకు మృత్యుంజయుడు అని పేరు పెట్టు కున్నారు.

రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర రిక్షా కార్మికులు తమ కాలనీకి మృత్యుంజయ నగర్ అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపు రంలో "మృత్యుంజయ నగర్ కాలనీ", గ్రంథాలయం ఏర్పడ్డాయి.

# జీవుల మనుగడకు ఆధారం 'కాంతి'

విశ్వంలో కాంతి ఒక ప్రధాన భాగమే కాకుండా అత్యంత మౌలిక అంశంగా మారింది. అత్యంత సూక్ష్మ కణాల ధర్మాలను వర్ణించే క్వాంటం సైన్స్‌కు మూలాధారం కాంతి మాత్రమే. వేడి చేసిన వస్తువుల నుండి కాంతి కణాల లేదా ఫోటాన్ల ధర్మాల వరకు కాంతి శాస్త్రం వర్ణించబడుతుంది. ఫోటాన్స్ అంటే కాంతి సూక్ష్మ కణాలని అర్థం చేసుకోవాలి. కాంతికి పర్యాయపదంగా ఫోటాన్స్ నిలుస్తున్నాయి. కాంతి లేని భూగోళం శీతలం, బంజరు నేలల మయం. కాంతి ఎక్కడ ఉంటుందో అక్కడ జీవుల ఉనికి కనిపిస్తుంది. మానవాళి మనుగడకు కాంతితో అవిభాజ్య సంబంధం నెలకొని ఉన్నది. వైజ్ఞానిక శాస్త్ర అభివృద్ధి అంటే కాంతి దృగ్విషయాల శోధనలు మాత్రమే. కాంతి మాంద్యంగానే ప్రపంచ సూక్ష్మ విషయాలు అవగతం అవుతున్నాయి. 16 మే 1960 రోజున తొలిసారి భౌతికశాస్త్రజ్ఞుడైన ఇంజనీరు 'థియోడోర్ మైమాన్' కృషితో లేజర్ సర్జరీ జరిగింది. కాంతి పరిశోధనలతో ప్రత్యామ్నాయ శక్తి వనరులు, వైద్య రంగంలో ఒకచ్ఛిత్వంతో రోగ నిర్ధారణలు, చికిత్స మార్గాలు, హై–స్పీడ్ ఇంటర్నెట్ లాంటి అనేక ఆవిష్కరణలు నేటి ఆధునిక పౌర సమాజాన్ని అత్యంత ప్రభావితం చేస్తున్నాయి. నేడు కాంతి ఆధార వైజ్ఞానికశాస్త్రం, టెక్నాలజీల పాత్ర అనన్య సామాన్యమైపోయింది. ఫోటోనిక్స్ ద్వారా నేడు ప్రపంచమంతటా అంతర్జాలం/కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ సమన్వయ పరచబడింది. ఆప్టికల్ టెక్నాలజీలతో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రిమోట్ సెన్సింగ్ వ్యవస్థలు సుస్థిర వ్యవసాయానికి బాటలు వేస్తున్నాయి. కాంతి వల్లనే భూమి కుగ్రామం అయిపోయింది. వాతావరణ మార్పుల అధ్యయనాలు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అధిగమించడం లాంటివి సుసాధ్యం అవుతున్నాయి. సమ్మిళిత అభివృద్ధి, ఆహార భద్రత, ఆకలికి సమాధానం కూడా కాంతి శాస్త్రం ఇవ్వగలుగుతున్నది.

అగ్ర–ఫోటానిక్స్ వేదికగా సాగు పద్ధతుల్లో విప్లవాత్మక సకారాత్మక మార్పులు వస్తున్నాయి. శక్తిని ఆదా చేయడానికి ఎల్‌ఈడీ ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. టెలీ–కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులకు కాంతి పునాదులు వేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది కంటి చూపు దోషాలను సవరించడానికి కాంతి–ఆధారిత భౌతిక శాస్త్రం దోహదపడుతున్నది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమాటిక్స్ – స్టెమ్ సమన్వయంతో సమ్మిళిత వైజ్ఞానికశాస్త్ర అభివృద్ధికి రాచ బాటలు పడుతున్నాయి. లింగ సమానకడక్వ సాధనకు మహిళలు, యువతులను కాంతి ఆధారిత పరిశోధనల వైపు మరల్చాలి. నేడు దాదాపు 28 శాతం మహిళలు పరిశోధనారంగాల్లో పని చేయడం జరుగుతోంది. శుద్ధ సురక్షిత తాగు నీటి లభ్యతకు ఫోటోనిక్స్ టెక్నాలజీలు ఉపయోగపడుతున్నాయి. ప్రపంచ శాంతి, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తున్న కాంతి ప్రక్రియలను, కాంచి ప్రాధాన్యాలను వివరించడానికి, మరింత ప్రయోజనకరంగా మార్చడానికి ప్రతి ఏట 16 మే రోజున "అంతర్జాతీయ కాంతి దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ లైఫ్"ను పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాత కాంచి దినోత్సవ ఇతివృత్తంగా "మన జీవితాల్లో కాంతి (లైట్ ఇన్ అవర్ లైఫ్స్)" అనబడే అంశాన్ని తీసుకోని నిత్య జీవితంలో కాంతి ప్రాధాన్యాలను వివరించడంతో జరుగుతుంది. కాంతి అద్భుత ధర్మాలను లేదా కాంతి–ఆధారిత టెక్నాలజీలను సాధారణ మానవాళికి వివరించడం, కాంతి అంశంలో మరింత లోతైన పరిశోధనలను ప్రోత్సహించడం, కాంతితో కళలు/సంస్కృతి సంబంధాలను వర్ణించడం, కాంతి అనువర్తనాలను చర్చించడం, సుస్థిరాభివృద్ధిలో కాంతి సాంకేతికతను వాడుకోవడం లాంటి అంశాలతో పాటు శక్తిని సమర్థవంత వినియోగాలు, శక్తి నష్టాల నివారణ, కాంతి కాలుష్య కట్టడి లాంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. పునరుత్పాదక శక్తి వనరులు, మానవాళి కనీస అవసరాలు, వాతావరణ మార్పులు, కృత్రిమ ఉపగ్రహాలు లాంటివి కాంతి ఆధారంగానే జరుగుతున్నాయి. 2015 ఏడాదిని అంతర్జాతీయ కాంతి సంవత్సరంగా పాటించడం సత్ఫలితాలను ఇవ్వడంతో 2018 నుంచి యునెస్కో అంచర్జాతీయ కాంతి దినోత్సవాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. వైద్య ఆరోగ్య రంగాలు, ఇంటర్నెట్–కమ్యూనికేషన్ వ్యవస్థలు, సుస్థిర శక్తి వనరుల వాడకం, విద్యుత్‌తో పాటు ఆవిష్కరణలు లాంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు సుసాధ్యం కావడానికి కాంతి–ఆధారిత ఆధునిక పరిజ్ఞానాలు దోహదపడుతున్నాయి. అంతర్జాతీయ కాంతి దినోత్సవ వేదికగా వైజ్ఞానిక ప్రదర్శనలు, ఉపన్యాసాలు, వెబినార్లు, సదలేజర్–ఆప్టిక్స్ నమూనాల ప్రదర్శనలు, ఆర్ట్ – ఫోటోగ్రఫీ రంగాల్లో పోటీలు, ప్లానిటోరియం సందర్శనలు లాంటివి ఏర్పాటు చేయవచ్చు. ఈ వేదికలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు, ఫోటోగ్రాఫర్లు, ఆర్టిస్టులు, ఫోటోనిక్స్ టెక్నోక్రాట్లు పాల్గొని రేపటి తరానికి మార్గదర్శనం చేయాలి. కాంతిలో దాగిన విశ్వ రహస్యాలను బట్టబయలు చేయాలి, మానవాళి సరళ జీవన విధానాలకు బంగారు బాటలు వేయాలి. కాంతి ఆవిష్కరణలు కమ్యూనికేషన్, ఆరోగ్య, పర్యావరణ, వ్యవసాయం లాంటి అనేక రంగాల్లో సకారాత్మక మార్పులకు పునాదులు వేయాలి. కాంతి వాడకంతో మన ముఖాల్లో నవ్వుల వెలుగులు ప్రసరించాలి.

# దోమకాటుతో డెంగ్యూ వైరల్ వ్యాధి

రుతుపవనాలు ప్రారంభమయ్యే వర్షాకాలపై వేకువ జామున లేదా సాయంకాలం గడియల్లో వైరస్ సోకిన 'ఆడెస్ ఎజిప్టీ' వర్గపు దోమల కాటు వల్ల సంక్రమించే డెంగ్యూ వైరల్ నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరంగా, చివరకు ప్రాణాంతకంగా కూడా మారుతుంది. నాలుగు రకాల డెంగ్యూ వ్యాధుల కట్టడి చేయడానికి, దోమలు పెరగకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించడమే ఏకైక ఉత్తమ మార్గం అని తెలుసుకోవాలి. డెంగ్యూ వ్యాధికి చికిత్స ఉన్నప్పటికీ అశ్రద్ధ చేస్తే ప్రమాదకరంగా మారి ప్రాణాలను కూడా తీస్తుందని పౌర సమాజం అర్థం చేసుకోవాలి. డెంగ్యూ వ్యాధి ముఖ్య లక్షణాల్లో అధిక జ్వరం, తీవ్ర తలనొప్పి, నేత్రాల వెనుక నొప్పి, కండరాలు/కీళ్ల నొప్పులు, వాంతులు, అలసట, ముక్కు/చిగుర్ల నుంచి రక్తం కారడం, శారీరక బలహీనత, చర్మంపై దద్దుర్లు, బిపీ తగ్గడం, ప్లేట్లెట్ల సంఖ్య పడిపోవడం, చివరకు అవయువాల నిక్రియత్వం లాంటివి కనిపిస్తాయి. ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా మారిన డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించటానికి ప్రతి ఏట మే 16న భారత దేశవ్యాప్తంగా "జాతీయ డెంగ్యూ దినం" లేదా "నేషనల్ డెంగ్యూ డే" పాటించడం ఆనవాయితీగా మారింది.

ప్రభుత్వ వైద్య ఆరోగ్య యంత్రాంగం పాత్ర, వైద్య సిబ్బంది అంకితభావం, వ్యాధి పట్ల ప్రజలకు కనీస అవగాహన కల్పించడం, పరిసరాల పరిశుభ్రతకు పెద్ద పీట వేయడం, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం, పౌర సమాజాన్ని ఏకీకరణ చేయడం లాంటి లక్ష్యాలను చేపట్టడానికి జాతీయ డెంగ్యూ దినం వేదికలను వినియోగించుకోవాలి. జాతీయ డెంగ్యూ దినం–2025 ఇతివృత్తంగా "ప్రారంభంలోనే చర్యలు,డెంగ్యూ నివారణ : పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

భారత దేశవ్యాప్తంగా డెంగ్యూ కేసులు నమోదు అయినప్పటికీ యూపీ, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, పంజాబ్ లాంటి రాష్ట్రాల్లో డెంగ్యూ వ్యాప్తి అధికంగా కనిపిస్తున్నది. ముఖ్యంగా పట్టణాల ప్రజల నుంచి పల్లెలకు ఈ వ్యాధి వ్యాపించడం జరుగుతున్నది. 2023లో దేశవ్యాప్తంగా 2.9 లక్షల కేసులు నమోదు కాగా 485 మరణాలు కూడా జరిగాయి. అదే విధంగా 2024లో 2.33 లక్షల రోగులు, 236 మరణాలు డెంగ్యూ వల్ల జరిగాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం, అకాల వర్షాలు కురవడం, ప్రజల్లోఅవగాహనలేమి, ప్రభుత్వాల చర్యలు మందగించడం లాంటి కారణాలతో డెంగ్యూ వ్యాప్తి పెరుగుతున్నది. ప్రణాళిక కొరవడిన పట్టణీకరణ కూడా డెంగ్యూ రెచ్చిపోవడానికి ఒక ప్రధాన కారణం అవుతున్నది. జాతీయ డెంగ్యూ దినం వేదికగా ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగాలు సమైక్యంగా పోరాడితే పలు అంటువ్యాధులు, సాంక్రమిక వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. అస్తవ్యస్త పట్టణీకరణ, వాతావరణ ప్రతికూల మార్పులు, వర్షాకాల అపరిశుభ్రతలు డెంగ్యూ లాంటి సాంక్రమిక వ్యాధులకు తలుపులు తెరుస్తున్నట్లు అవుతున్నది.

సరైన సమయంలో స్పందిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పౌర సమాజ చైతన్యం తగు రీతిలో కొనసాగితే డెంగ్యూ వ్యాధి కట్టడి సులభం అవుతుంది. మన స్వల్ప అశ్రద్ధ ప్రాణాంతకం కావద్దు. మన ఇంటి పరిసరాల పరిశుభ్రత మన కుటుంబ/సమాజ ఆరోగ్య ప్రదాయిని అని తెలుసుకుందాం. వ్యాధి చికిత్స కన్న నివారణే మిన్న అనే నినాదాన్ని గుర్తుంచుకొని మన ఆరోగ్యం కోసం మనమే ప్రతినబూనుదాం, డెంగ్యూ కనబడని భారతాన్ని నిర్మించుకుందాం.

# భీమవరంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం



సత్తుపల్లి మే 15(ప్రుదయం ప్రతినిధి ) వేంసూర్ మండల పరిధిలోని భీమవరంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమంను ఐసిడిఎస్ సూపర్వైజర్ కమల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా దంపతులకు ఆడపిల్ల జన్మించిన సందర్భంగా మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు శాలువాతో సన్మానించి , ప్రశంసా పత్రం,స్వీట్ బాక్స్ అందజేశారు. అదేవిధంగా బాలింత తీసుకునే ఆహారం ఆరోగ్య జాగ్రత్తలు టీకాలు ఎప్పుడు వేయాలో తదితర అంశాలపై సూపర్వైజర్ కమల అవగాహన కల్పించారు కార్యక్రమంలో తాసిల్దార్ మాణిక్ రావు ఎంపీడీవో రాజారామ్ అంగన్వాడి టీచర్ లు ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీలు

నారాయణపేట టౌన్ మే15(ప్రుదయం ప్రతినిధి) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు అన్ని స్థాయిలో పార్టీ కమిటీ లు ఏర్పాటు చేస్తున్నట్టు టిపిసిసి పరిశీలకులు వేణుగౌడ్, సంధ్యరెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి కుంభం. శివకుమార్ రెడ్డి లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో డిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నారాయణపేట మండలం,టౌన్, దామరగిద్ద మండలాల కొత్త గా కమిటీ ఏర్పాటు కై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పదవుల నియామకం పారదర్శకంగా జరగాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలం నుండి మండల అధ్యక్ష పదవి కోసం పదవిని ఆశించే ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు తీసుకొంటామని,అందులో అర్హులైన వారిని ఎంపిక చేసి అధిష్టానంకు పంపడం జరుగుతుందన్నారు. అర్హతల ఆధారంగా అధిష్టానం మండల అధ్యక్షుల ఎంపిక చేస్తుందన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామ, వార్డ్ అధ్యక్షులు ఎంపిక సైతం ఉంటుందని ఆశవహులు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. పార్టీ పదవులు దక్కని వారికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీ పదవులు పొందిన వారు అందరిని కలుపుకొని పోయి పార్టీ పటిష్టత కోసం కృషి





చేయాలన్నారు. అదేవిధంగా,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నా పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా చూడాలని సూచించారు. అనంతరం అధ్యక్ష పదవి కి పోటీ పడే ఆశవహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమం మార్కెట్ చైర్మన్ శివ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు సుధాకర్,ఎండి. గౌస్,బండి వేణుగోపాల్,గందే చంద్రకాంత్,కోట్ల రవీందర్ రెడ్డి, వకీల్ సంతోష్,బాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్లు కె. నర్సింహారెడ్డి, ఈదప్ప, పోషల్ రాజేష్, మాజీ కౌన్సిలర్ మహేష్, అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు సిబ్బంది,పోలీస్, ప్రాసిక్యూషన్ సహకారం వల్లే న్యాయం మూర్తిగా రాణించా: న్యాయమూర్తి టి. కార్తీకరెడ్డి

మధిర మే 15 (ప్రుదయం ప్రతినిధి) మధిర కోర్టు నుండి బదిలీపై వనపర్తి కోర్టుకు వెళుతున్న న్యాయమూర్తి టి కార్తీక రెడ్డిని మధిర బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మధిర కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ రెడ్డి శ్రీమతి దీప్తి వేముల మాట్లాడుతూ కార్తీక్ రెడ్డి మానవతా విలువలు ఉన్న ఉన్నతమైన వ్యక్తి అని ఎప్పుడు పేద బడుగు వర్గాల గురించి ఉన్నతంగా ఆలోచించి న్యాయం చేయాలనే తపన ఉన్నటువంటి వ్యక్తి అని కార్తీక్ రెడ్డి నాకు సోదరుడితో సమానం అని వ్యాఖ్యానిస్తూ బార్ అసోసియేషన్ బెంచ్ కి సహకరించి న్యాయార్థులకు తక్షణమే కేసులు పరిష్కారం చేయడానికి తోడ్పడాలని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బదిలీపై వెళుతున్న న్యాయమూర్తి టి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ న్యాయమూర్తి ఎవరైనా బార్ అసోసియేషన్ బెంచి కలిసి జోడెద్ల లాగా ప్రయాణం చేస్తేనే న్యాయార్దులకు న్యాయం జరుగుతుందని మధిరలో సహకరించిన న్యాయవాదులందరకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కోర్టు సిబ్బంది



పోలీసు సిబ్బంది, ప్రాసిక్యూషన్ సహకారం వల్లనే న్యాయమూర్తిగా నేను రాణించి గలిగాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ జే భద్రయ్య ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు ,వాసంశెట్టి కోటేశ్వరరావు ,టి కృష్ణారావు, ప్రభుత్వం చింతల గోపాల్ ,ఎస్ మోహన్ దాస్ , దిరిశాల జగన్మోహన్రావు ,దేవరపల్లి సుబ్రహ్మణ్యం,కట్టా పూర్ణచంద్రరావు కావూరి రమేష్ ,పల్లపోతుల కృష్ణారావు , టి వెంకట్రావు,నెల్లూరు రవి,గంధం శ్రీనివాసరావు,జే రమేష్, కోటా జ్ఞానేష్,ఎం సతీష్,కె విజయ్ కుమార్,పుట్టా శ్రీనివాస్, సునీత, సంధ్య,కోర్ట్ సూపరింటెండెంట్స్ సత్యనారాయణ, మల్లేశ్వరరావు, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజుకు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు



వర్ధన్నపేట మే 15 (ప్రుదయం ప్రతినిధి):మండలం దివిటిపేల్లి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త కూనూర్ రాజు అనారోగ్యంతో మృతిచెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల. కుమార స్వామి మాజీ ఎంపీపీ అన్నం నేను అప్పారావు,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,గ్రామ సర్పంచ్ బుంగ ప్రవీణ్ లత,గ్రామ ఇంచార్జ్ సిల్వర్ కుమార స్వామి,
గ్రామ ప్రధాన కార్యదర్శికందిక. సారయ్య, సీనియర్ నాయకులు పిట్టల రాజు,కూనూర్ జగన్,రాజ గోపాల్ రెడ్డి,పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర మే 15 (ప్రుదయం ప్రతినిధి) మర్లపాడు గ్రామానికి చెందిన పోకల వెంకటనారాయణ నాగమణి దంపతుల కుమారుడు సుదర్శన్ మైనల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి, మధిర ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు,
మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంశీకృష్ణ ,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, మాజీ జెడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి నాగభూషణం, నెల్లూరు విజయ్, సాకే దుర్గ తదితరులు

# ప్రజల భద్రత, నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు





కాసిపేట మే 15 (ప్రుదయం విలేకరి) ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని ప్రజల భద్రత ను దృష్టిలో పెట్టుకొని దేవాపూర్ లోని యాదవ భవనం లో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను అయిన ప్రారంభించారు

## తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి

రామగుండం, మే15ప్రుదయం ప్రతినిధి): తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ నెంబర్ మేకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని ఐకేపి సెంటర్ సందర్శించారు. అకాల వర్షం రైతులను నిండా ముంచిందని, తీరని నష్టాన్ని మిగిల్చిందన్నారు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తంగడ రాజేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

# సుశిక్షితులైన వైద్యులుగా తయారు కావాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు

నారాయణపేట టౌన్ మే15(ప్రుదయం ప్రతినిధి) వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనదని, వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గురువారం ఆయన నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చారు. ముందుగా నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించగా కళాశాల వద్ద సీ.ఎస్ రామకృష్ణారావుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. తర్వాత పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులతో సీఎస్ ఇంట్రాక్ట్ అవుతూ కళాశాలలో చదువు కోవడం ఎలా అనిపిస్తుందని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ
ఉమ్మడి పాలమూరు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, పాలమూరు జిల్లాలో 1996 లో పని చేశానని తెలిపారు. జిల్లాలో రెండు పెద్ద నదులు కృష్ణా, తుంగభద్ర ఉన్నాయని, జిల్లాకు వెనుక బడిన జిల్లాగా పేరు ఉండేదని చెప్పారు. పాలమూరు జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఈ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ముందున్నారన్నారు.







చివరగా ఏర్పడిన జిల్లా కాబట్టి సమస్యలు ఉంటాయని కానీ వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. ఇంత చక్కటి మెడికల్ కళాశాలలో అన్ని వసతి సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని సూచించారు. కళాశాల నుంచి సుశిక్షులైన వైద్యులుగా తయారై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మెరుగైన సేవలు అందించినప్పుడే వృత్తి కి న్యాయం చేసిన వాళ్లం అవుతాం అన్నారు. 34 ఎకరాలలో ఉన్న మెడికల్ కళాశాలలో నర్సింగ్, ఎం సి హెచ్, హాస్టల్స్ నిర్మాణం తర్వాత ఇదో మెడికల్ సిటీగా మారుతుందని చెప్పారు. ఈ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లి పని చేసినా నారాయణ పేట మెడికల్ కళాశాలలో చదువుకున్నాం అని గర్వంగా చెప్పుకునే విధంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం సీ ఎస్ రామకృష్ణారావు కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహణ, ఇతర వసతి సౌకర్యాల గురించి చర్చించారు. నర్సింగ్ కళాశాల, ఎంసిఎచ్ నిర్మాణాల ను త్వరగా ప్రారంభించాలని టి జి ఎం ఎస్ ఐ డి సి అధికారులను ఆదేశించారు. వాటితో పాటు సిసి రోడ్లు, పార్కింగ్, మార్చురీ, పరికరాలు, ఇతర అదనపు భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ప్రభుత్వం హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, నారాయణ పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోని మిగతా కళాశాలలకు ఒక మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ మెడికల్ కళాశాల డెమోగ్రఫీని ప్రజెంట్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, టిజీ ఎం ఎస్ ఐ డి సి సీ. ఈ. దేవేందర్, ఈ ఈ రవీందర్, డీ. ఈ. కృష్ణమూర్తి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

పెట్రోల్ పంపును పరిశీలించిన సీ ఎస్....

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు మెడికల్ కళాశాల సందర్శన అనంతరం సింగారం మలుపు దారి వద్ద జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను పరిశీలించారు. పంప్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది తో మాట్లాడారు. ఎక్కడ శిక్షణ తీసుకున్నారని, పంపులో రోజుకు ఎన్ని గంటలు పనిచేస్తారని అడిగి తెలుసుకున్నారు. పెట్రోల్ పంప్ లో ఫైర్ సేఫ్టీ ఉందా అని అడిగారు. పంప్ నిర్వహణకు అవసరమైన నిబంధనలు అన్ని పాటించాలని సూచించారు. రోజుకు ఎన్ని లీటర్ల పెట్రోల్ డీజిల్ విక్రయం జరుగుతుందని ప్రశ్నించారు. పెట్రోల్ ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనీ, ఎన్ని రోజులకు పెట్రోల్ వాహనం వస్తుందని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళను అడగగా రోజుకు 5 వేల లీటర్ల విక్రయం జరుగుతుందని, హైదరాబాద్ నుంచి మూడు రోజులకు ఒకసారి పెట్రోల్ వాహనం వస్తుందని ఆమె సీ ఎస్ కు తెలిపారు. పంపు ద్వారా నెలకు ఎంత ఆదాయం వస్తుందో డిఆర్డిఓ మొగులప్ప సీ ఎస్ కు వివరించారు.

# వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

*.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.*

సూర్యాపేట మే 15 (ప్రుదయం)వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నిర్వాహకులని ఆదేశించారు. గురువారం మద్దిరాల మండల కేంద్రం లోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం నాణ్యతను, రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకి లారీలను పంపిస్తామని త్వరగా కాంటా వేసి ధాన్యం మిల్లులకి తరలించాలని కేంద్ర నిర్వాహకులకి సూచించారు. ఇప్పటి వరకు 5700 క్వింటాల ధాన్యం తరలించామని కలెక్టర్ కి నిర్వాహకులు తెలిపారు. మద్దిరాల మండలం చిన్న నేమిల గ్రామం లో ఉపాధి హామీ పనులతో త్రవ్వుతున్న చేప పిల్లల పెంపకం చెరువును సందర్శించారు.
సూర్యాపేట మండలం బాలేంల వజ్ర రైస్ ఇండస్ట్రీస్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి



రాంబాబు తో కలిసి పరిశీలించారు. మిల్లర్లను కొనుగోలు సెంటర్ నుంచి వచ్చిన లారీలను హమాలీల సంఖ్యను పెంచుకొని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్,తహసిల్దార్లు అమీన్ సింగ్,ఎంపీడీవోలు సత్యనారాయణ రెడ్డి,సునీత,మండల వ్యవసాయ అధికారి మురళి ఏపిఎం మధుసూదన్, ఏ పి ఓ వెంకన్న,ఏ పి యం మైసయ్య, రమణాకర్, సెంటర్ ఇంచార్జి లు నాగార్జున, సునీత,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

సంగారెడ్డి,మే15ప్రుదయం ప్రతినిధి): రాజీవ్ యువవికాసం పథకానికి సిబిల్ స్కోర్ అమలు చేయాలన్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి బాషా డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

ఆందోల్, మే15ప్రుదయం ప్రతినిధి): కొండాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో అకాల వర్షానికి నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క గ్రామంలోని 280 ఎకరాల మొక్కజొన్న నష్టపోయినట్లు చెప్పారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరీక్షించి పంట నష్టం నివేదికలు తయారు చేయాలని కోరారు.

# బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ముందస్తు అరెస్టు

భువనగిరి, మే15ప్రుదయం ప్రతినిధి): మిస్ వరల్డ్ పోటీలను అడ్డుకుంటారని ఆత్మకూరు (ఎం) బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డిని గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిస్ వరల్డ్ అందాల పోటీల పేరుతో దుబారా ఖర్చులు చేయడం సరికాదని అరుణ అన్నారు. ఒకవైపు అన్నదాతలు అరిగోస పడుతుంటే రైతుల సమస్యలను పట్టించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీల పేరుతో ఆనందిస్తున్నారని అన్నారు.

# ఈటెల రాజేందర్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

మక్తల్, మే15ప్రుదయం ప్రతినిధి): రాజకీయ విమర్శలు హుందాతనంగా ఉండాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ను ఉద్దేశించి అన్నారు. గురువారం హైద్రాబాద్ లో గాంధీభవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈటెల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు.
ఈలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.

# కొడకండ్లలో ఆంజనేయ విగ్రహంతో భక్తుల ఊరేగింపు

జనగామ, మే15ప్రుదయం ప్రతినిధి): జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి ఆంజనేయ భక్తులు మాలాధారులై నియమ నిష్ఠలతో గురువారం మిట్ట మధ్యాహ్నం రామాలయ వీధి నుండి బయలుదేరి ఊరేగింపుగా బస్టాండ్ చౌరస్తా వరకు వచ్చి జై వీరాంజనేయ భక్తాంజనేయ అని నినాదాలు చేస్తూ భజనలు చేస్తూ ఊరంతా తిరిగి ప్రజలను ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులే కాకుండా జనువాసులు కూడా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



జన్నారం, మే 15(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కిష్టాపూర్, రాంనాయక్ తండా, సోనాపూర్, గ్రామానికి చెందిన పలువురు మృతి చెందిన కుటుంబాలను,అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు.గురువారం రోజున ఆ కుటుంబాలను పరామర్శించి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం, దుర్గం లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సస్పెండ్



జన్నారం, మే 15(వుదయం విలేకరి) కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఎఫ్ బీ ఓ శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్లు ఎఫ్డిపిటీ శాంతారామ్ తెలిపారు.జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతికి మెమో ఇచ్చామన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహించారని అభియోగం మేరకు వారిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు.అటవీ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించాలని లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బాధిత కుటుంబలకు అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే (వుదయం ప్రతినిధి):మండలం కొండాపురం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన చేలుమల మంగమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరూపాటి శ్రీనివాసరెడ్డి పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు చందు రామ్,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు తెరల యాకయ్య,పార్టీ ముఖ్య నాయకులు కేతం ఎల్లయ్య, దురుశెట్టి మధుకర్, కుమారస్వామి, కోతుల మల్లయ్య, కొమురయ్య, కన్నబోయిన కొమురయ్య, మాదారపు రాజు, తదితరులు పాల్గొన్నారు..

# ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలకు సమీక్ష సమావేశం





కాసిపేట మే 15 (వుదయం విలేకరి) కాసిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి లకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లకు పలు సూచనలు చేశారు ముఖ్యంగా గ్రామాలలో మంచి నీటి సరఫరా లో లోపాలు లేకుండా చూడాలనీ వచ్చే వన మహోత్సవం కొరకు మొక్కలు సిద్ధం చేయాలని అన్ని గ్రామ పంచాయతీ లలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని ఎక్కువ వేతనం పొందడం కొరకు ఉ పాధి కూలీలకు అవగాహన కల్పించాలని అన్ని గ్రామ పంచాయతీ లలో కొత్తగ మరుగుదొడ్లు ఇంకుడు గుంతలను నిర్మించడం కొరకు లబ్ధి దారులను గుర్తించాలని, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఎవరైనా కార్యాలయం లో సమర్పించని వారు ఉంటే మీ మీ గ్రామ పంచాయతీలలో ఫోన్ చేసి తెలియజేయలని లబ్ధిదారుని యొక్క దరఖాస్తు ను తీసుకొని శుక్రవారం సాయంత్రం లోగా మండల పరిషత్ కార్యాలయం లో అందజేసేలా చూడాలని తెలిపారు ఈ సమీక్ష సమావేశం లో సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ ,జూనియర్ సహాయకులు తిరుపతి మండల అన్ని గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు పాల్గొన్నారు

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి..

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా... వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేటమే15 (వుదయం ప్రతినిధి):వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఏబిఎస్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల 3, 14, 43, డివిజన్ల నాయకలతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షత వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అబ్జర్వర్ అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేని రవీందర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు.సమర్థనాయకత్వంద్వారాపార్టీలోపేరుఅవుతుంది,ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యతగానిర్వహించేనాయకత్వాన్నిప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,కిసాన్ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ బొంపెల్లి దేవేందర్ రావు,బ్లాక్ అధ్యక్షుడు అబిడి రాజ్ రెడ్డి,జిల్లా ఉప అధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బచ్చు గంగాధర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ర మాలతి రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంగోత్ నాను నాయక్ ,మహిళ మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ,యూత్ అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్ ,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా, బ్లాక్, మండల, డివిజన్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లంచం అడిగితే ఏసీబీకి ఫిర్యాదు చేయండి

ఆర్మూర్, మే15(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని నిజామాబాద్ జిల్లా ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ ప్రజలకు గురువారం విజ్ఞప్తి చేశారు. బిచ్కుందలో ఆయన మాట్లాడుతూ.. అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా నేరుగా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన వెల్లడించారు.

# నేరస్థులను పట్టుకోవడంలో ఫింగర్ ప్రింట్ పాత్ర కీలకం

## –పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ, మే 15(వుదయం జిల్లా ప్రతినిధి) : సంఘటన జరిగిన ప్రదేశంలో నేరస్థుల అనవాళ్ళను గుర్తించి వారిని పట్టుకోవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకంగా పనిచేస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఫింగర్ ప్రింట్ విభాగం మంజూరు చేసిన అత్యాధునిక పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ సిబ్బందికి గురువారం అందజేశారు. దేశంలోనే తోలిసారిగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగం అధ్వర్యంలో నూతనంగా ఆటోమెటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటీఫికేషన్ సిస్టం పరిజ్ఞానాన్ని వినియోగించుకోని వ్రేలి ముద్రలతో పాటు నిందితులకు సంబందించిన కంటి కనుపాపలు, ముఖాలతో పాటు పాదముద్రలను సేకరించి నూతన పరిజ్ఞానం ద్వారా వీటిని భద్రపర్చడం జరుగుతుంది. ఇందుకొసం ఫింగర్ ప్రింట్ విభాగం మొదట విడతగా తొమ్మిడి పోలీసు స్టేషన్లకు జారీచేసిన పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ నూతన టెక్నాలజీ వినియోగంపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫింగర్ ప్రింట్ అధికారులు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా నూతనంగా అందుబాటులోకి తీసుకవచ్చిన టెక్నాలజీని వినియోగించడంలో అధికారులు, సిబ్బంది నిష్ణాతులు కావాలని, స్టేషన్ అధికారులు సేకరించిన సమచారం ద్వారా నిందితులను గుర్తించడం చాలా సులభమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమినరేట్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్లు రాజ్‌కుమార్, శ్రీధర్, రాజశేఖర్ పాల్గోన్నారు.

# పాతబస్తీలో షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం

గోషామహల్,మే15(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ పాతబస్తీలో మహారాజ్ గంజ్‌లోని బిల్డింగ్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ఏడుగురిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వారిలో నెల వయసు చిన్నారి కూడా ఉంది. అత్యాధునిక పద్ధతుల్లో బ్రాండో లిఫ్ట్ సహాయంతో రెస్క్యూ ఆపరేషన్ చేపడుతూ, అవసరమైన చోట రోబో సేవలు కూడా వినియోగిస్తున్నారు.

# హీరో బెల్లంకొండ శ్రీనివాస్‌పై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మే15(వుదయం ప్రతినిధి): సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. జూబ్లీహిల్స్‌లో ఇటీవల ఆయన రాంగ్‌రూట్‌లో కారు డ్రైవ్ చేస్తూ వచ్చారు. దీంతో అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అడ్డుకున్నారు. కానిస్టేబుల్‌తో శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించాడని, కానిస్టేబుల్ పైకి కారుతో దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడని కేసు నమోదు చేశారు.

# ప్రమాద వశాత్తుతో పూరి గుడిసె దగ్ధం.

**సరితసాంబయ్య దంపతుల ఆవేదన.**
**ప్రమాదవశాత్తుతో దగ్ధమైన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి గ్రామస్తులు.**



ఖానాపురం మే 15 వుదయం ప్రతినిధిమండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన సార సరితసాంబయ్య దంపతులు విద్యుత్ సబ్ స్టేషన్ వెనకాల పూరి గుడిసెలో ఉండుకుంటూ కూలినాలి చేసుకునీ జీవనం సాగించే నిరుపేద కుటుంబానికి చెందిన దంపతుల పూరి గుడిసె ప్రమాదవశాత్తుతో దగ్ధమై ఇంట్లో ఏమి లేకుండా ఖాళీ బూడిదై కట్టు బట్టలు తప్ప ఏమి మిగ ల్లేదాని నిరుపేద కుటుంబానికి చెందిన దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. దగ్ధమైన ఇంటిని పలువురు గ్రామస్తులు సందర్శించి చెల్లించిపోయి దగ్ధమైన ఇంటి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా కూడు గుడ్డ నీడ కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతూ, మానవతా దృక్పథంతో గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా ఆర్థిక సాహాయం అందించి దగ్ధమైన కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు, దగ్ధమైన కుటుంబాన్ని ఆదుకునే దాతలు ఈ నెంబర్ కు ఫోన్ పే గాని గూగుల్ పే గాని 9966830838 చేయగలరని కోరారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మే 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన కారం నర్సయ్య మలేషియాలో మరణించగా వారి కుటుంబ సభ్యులు గ్రామ నాయకులు విషయాన్ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మలేషియాలో ఉద్యోగం చేస్తున్న కల్లెడ గ్రామానికి చెందిన ఘూజంగి రంజిత్ తో ఫోన్లో మాట్లాడి మృతదేహం ఇండియాకు తీసుకురావాల్సిన చర్యల గురించి మాట్లాడి తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీతో మాట్లాడుతానని అదే విధంగా మలేషియాలో ఉన్న ఇండియన్ ఎంబసి అధికారులకు సమాచారం అందించి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని వారి కుటుంబ సభ్యులకు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు నాయకులు ముస్కు నారాయణరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శశి కుమార్ని పరామర్శించిన సురభి నవీన్ కుమార్



మేట్ పల్లి మే 15 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త గడప శివకుమార్ కు ఇటీవల శాస్త్ర చికిత్స కావడంతో బుధవారం వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు బూతు అధ్యక్షులు దండుగుల అంజిరాజ్ ఆర్ సంజీవ్ సీమల రాజు రామకృష్ణ సుదర్శన్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమీకృత మార్కెట్ షాపులను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, మే15 (వుదయం ప్రతినిధి) ప్రజలకు కూరగాయలు, మాంసపు ఉత్పత్తులను ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన సమీకృత కూరగాయల మార్కెట్లు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్రారావు తో కలిసి సమీకృత మార్కెట్లోని షాపుల కొరకు లబ్దిదారులను లక్కీడ్రా పద్దతిన ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కూరగాయల మార్కెట్లోని 31 షాపులకు నిర్వహించిన లక్కీడ్రా ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన సమీకృత మార్కెట్లో ఫ్లాట్ఫామ్లు, షాపులతో పాటు కూరగాయలు, ఉత్పత్తులను భద్రపరిచేందుకు కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో షాపులు పొందిన వ్యాపారస్తులు సక్రమంగా వ్యాపారం నిర్వహిస్తూ వినియోగదారులకు అవసరమైన కూరగాయలు, మాంసపు ఉత్పత్తులను విక్రయిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. షాపులు పొందిన లబ్దిదారులు తామే ఆయా షాపులను నిర్వహించాలని, మార్కెట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి శుభాకాంక్షలు...

## జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల మే 15 (వుదయం ప్రతినిధి) జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఆర్ ఎస్ఐ)గా పదోన్నతి పొందిన జాదవ్ గోకుల్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా ఎస్పీ ఏఆర్ ఎస్ఐ పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు

# కొల్లాపూర్ లో మంత్రి జూపల్లి మార్నింగ్ వాక్

కొల్లాపూర్, మే15(వుదయం ప్రతినిధి): కొల్లాపూర్ పట్టణంలోని స్టేడియంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం మార్నింగ్ వాక్ చేశారు. వాకర్స్ తో కలిసి నడుస్తూ వారితో ముచ్చటించారు. అనంతరం గ్రౌండ్ లో కాసేపు క్రికెట్, బ్యాడ్మింటన్ ఆడి సెదతీరారు. కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.

## చిల్లర్గి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

జుక్కల్, మే15(వుదయం ప్రతినిధి): పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం (హైదరాబాద్) సుశీల నేత్రాలయ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేపించుకున్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలను, మందులను సుశీల నేత్రాలయ వైద్య సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో యాంటీనార్కోటిక్స్ అవేర్నెస్ కార్యక్రమం

ఉప్పల్, మే15(వుదయం ప్రతినిధి): నాచారం లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ లో యాంటీనార్కోటిక్స్ అవేర్నెస్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పి. సీతారామ్, రమేష్ డీఎస్పీ, రాంప్రసాద్ సీఐ, ఎన్సీసీ విద్యార్థులు. నాచారం పోలీస్ సిబ్బంది ఎస్ ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వాళ్ళు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయం దేశ ప్రగతి కొరకు ఆలోచన చేస్తే మనం ఎలాంటి చెడు అలవాట్లకి బానిసలుగా అవ్వలేము అన్నారు.

# పింగిళి కళాశాలలో హెల్త్ కేర్ మేనేజ్మెంట్, ఈ కామర్స్ ఆపరేషన్ కోర్సుల ప్రారంభం!

– ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి



హనుమకొండ, మే 15(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో 2025-26 విద్యాసంవత్సరంలో రెండు నూతన డిగ్రీ కోర్సులను ప్రారంభిస్తున్నామని కళాశాలప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో ఈ విద్య సంవత్సరమునకు ప్రస్తుత కాలానికి అనుగుణంగా డిగ్రీలో రెండు కొత్త కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపినాడు. కళాశాల విద్యా కమిషనర్ ఏఈ డిపి ఆధ్వర్యంలో బి.ఎస్సీలో హెల్త్ కేర్ మేనేజ్మెంట్ ఇంటర్మీడియట్ బైపిసి, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ మరియు డైరీ విద్యార్థులకుబి.కాం లో ఈ కామర్స్ ఆపరేషన్ కోర్సు ఇంటర్మీడియట్ కామర్స్ మరియు సైన్స్ చదివిన విద్యార్థులకు ఈ కోర్సులను , కళాశాల విద్యా కమిషనర్ హైదరాబాద్ వారు సాంక్షన్ చేసినారు. ఇవి అప్రెంటిస్షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు (ఏ ఈ డి పి) ఇవి 3 సంవత్సరాల డిగ్రీ ప్రోగ్రామ్‌లు, ఈ కోర్సు లలో విద్యార్థులు రెండు సంవత్సరాల పాటు థియరీ విద్యను, ఆ తర్వాత పూర్తి చివరి సంవత్సరం స్టైపెండియరీ అప్రెంటిస్షిప్‌ను అభ్యసిస్తారు. ఈ విధానం వారి అభ్యాస ప్రయాణాన్ని సుసంపన్నం చేస్తుంది. ఇంకా యజమానులు కోరుకునే స్పష్టమైన నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేస్తుంది. విద్యార్థులు కనీస స్టైపెండ్ అందుకునే అవకాశం కూడా ఉంటుంది. అట్లాగే కళాశాల విశిష్టతల గురించి మాట్లాడుతూ వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలకు అరవై ఏళ్ల ఘనచరిత్ర ఉందనీ ఈ కళాశాలలో చదివిన విద్యార్థులెందరో ఉన్నత రంగాలలో స్థిరపడ్డారు.ప్రముఖ ఉద్యోగాల్లోనూ,విద్యా,వైద్య, శాస్త్ర, సాంకేతిక, రాజకీయ రంగాల్లోనూ అతిరథ మహారథులుగా ప్రజాసేవలో మమేకమై ఉన్నారనీ,పింగిళి కళాశాలకు జాతీయ స్థాయి న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు,అటానమస్ హోదా మరియు నాణ్యతా ప్రమాణాలు గర్తించే ఐఎస్ఓ గుర్తింపు ఉన్నదనీ కళాశాలలోని అధ్యాపకులకునెట్,సెట్,ఎంఫిల్,పిహెచ్ డి లాంటిఅత్యధిక విద్యార్హతలే కాకుండా దశాబ్దాల సుదీర్ఘ బోధనానుభవం ఉన్నది. సువిశాలమైన,సుందరమైన కళాశాల రెండంతస్తుల భవనం, అధునాతన సైన్స్ ల్యాబ్ లు,కంప్యూటర్ లాబ్ లు,అత్యాధునిక లైబ్రరీ, వర్చువల్, డిజిటల్,స్మార్ట్ తరగతి గదులు,విద్యార్థులకు ఆధునిక బోధన జరుగుతుంది. సివిల్స్, గ్రూప్స్,పోలీస్,ఆర్మీ,అగ్నివీర్ ,ఏయిర్ పోర్స్ బ్యాంకింగ్, ఇంకా అనేక రకాల పోటీ పరీక్షలకు కెరీర్ గైడెన్స్ సెల్ ,టిఎస్ కెసి,టాస్క్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఎన్. సి .సి. స్పోర్ట్స్,గేమ్స్,కల్చరల్ , ఎన్ఎస్ఎస్,మహిళా సాధికారత విభాగాల ద్వారా కార్యక్రమాల నిర్వహణ,కళాశాలలో నిరంతరం జాబ్ మేళాలను నిర్వహించివిద్యార్థులకు ప్రముఖ కంపెనీలలోఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందనీ కావున ఇంటర్ పాసైన విద్యార్థినీలు పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకొని తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవలసిందిగా కోరారు. కళాశాలకు వచ్చి ఉచితంగా దోస్త్ ద్వారా బి.ఏ,(తె.మీ %ఁ% ఇం.మీ) బికాం(కంప్యూటర్స్ – ఇం.మీ),బి.కాం (ఈ కామర్స్– ఇం. మీ ),,బి.బి.ఎ (ఇం.మీ )బి.ఎస్సీ (ఫిజికల్ సైన్స్– ఇం.మీ) బి.ఎస్సీ (లైఫ్ సైన్స్ – ఇం.మీ), బి ఎస్సీ( హెల్త్ కేర్ మేనేజ్మెంట్ )లలో అడ్మిషన్ పొందవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, ఐక్యూఏసి, దోస్త్ కో ఆర్డినేటర్ డా. సురేష్ బాబు,
అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ బోధన బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్షా కాలానికి ముందే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



హనుమకొండ, మే 15(వుదయం జిల్లా ప్రతినిధి) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా వర్షాలు పడక ముందే పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పుడు వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమా అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి, ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ఇదే మండలంలోని వీర నారాయణపూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు, ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చుయిందని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని, ఆ దశకు వచ్చిన వాటిని బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా, ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలుపెట్టని ఇండ్లను ఎప్పటినుండి ప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా వీరనారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ప్రభుత్వ కళాశాల లెక్చరర్ల తపన... ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలంటూ గ్రామాల్లో ప్రచారం...





కోరుట్ల మే 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన లెక్చరర్లు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు ప్రభుత్వ కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కావున తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని కోరారు ఇట్టి కళాశాలలో ఎంపీసీ బైపీసీ సిఇసి హెచ్ఇసి అన్ని గ్రూపులు ఉన్నాయని ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని అందులో ఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో యాటకర్ల జ్యోతి శ్రీ 1000 మార్కులకు గాను 944 మార్కులు ఆయిల్నేని స్ఫూర్తి 1000 మార్కులకు 940 బైపిసి సెకండియర్ నేరెళ్ల ఓంకారేశ్వరి 1000 మార్కులకు గాను 951 రుమానా 1000 మార్కుల గాను 917 సీఈసీ సెకండ్ ఇయర్ విభాగంలో అస్మా 1000 మార్కులకు గాను 717 దేవాడ్ల శ్రీకాంత్ 1000 మార్కుల గాను 683 సెకండ్ ఇయర్ హెచ్ ఈ సి విభాగంలో పెద్దిగారి లక్ష్మణ్ 1000 మార్కులకు 611 ఆలకుంట రాజ్కుమార్ 1000 మార్కులకు గాను 536 ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో ఆమెటి శ్రీరామ్ 470 మార్కుల గాను 451 కల్లెడ నందిని 470 మార్కులకు గాను 428 బైపిసి ఫస్ట్ ఇయర్ విభాగంలో గుండారపు మల్లీశ్వరీ 440 మార్కుల గాను 356 లకావత్ కళ్యాణి 440 మార్కుల గాను 310 మార్కులు సిఇసి ఫస్టియర్ విభాగంలో కొమిరి మనోజ్ 500 మార్కుల గాను 320 మార్కులు దండిక మనోజ్ 500 మార్కులు కాను 20092 మార్కులు ఫస్ట్ ఇయర్ హెచ్ సి విభాగంలో దేశవేని అరుణ్ 500 మార్కులను 237 మార్కులు సాధించారు కావున తమ పిల్లల్ని కూడా ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని కోరారు ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు కాబట్టి తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలని తెలియజేశారు

# అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కి వినతి.**

**జిల్లా ఇంటర్ విద్యాధికారికి వినతి**

**డిస్టర్బ్ లెక్చరర్ లకు మరొక చోట అవకాశం ఇవ్వాలి**

**నాలుగు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే ఇవ్వాలి**

**– జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ**





నాగర్ కర్నూల్ మే 15 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో ని 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకుల వల్ల డిస్టర్బ్ అయిన 1292 మంది అతిథి అధ్యాపకులను సీనియారిటీ ప్రకారము అడ్జస్ట్మెంట్ చేయాలని మరియు పెండింగ్ లో ఉన్న 04నెలల జీతాలను తక్షణమే ఇవ్వాలని గురువారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మరియు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకట్ రమణ గారికి వినతి పత్రం అందించారు.

అనంతరం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్పందిస్తూ తమరి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి మీ న్యాయమైన సమస్య పరిష్కారం కోసం తక్షణమే సీఎం గారితో మాట్లాడుతానని అవసరమగు ప్రతిపాదనను తక్షణమే పంపిస్తున్నానని అన్నార అదేవిధంగా మీ సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నది అని, నోడల్ అధికారి గారితో గెస్ట్ లెక్చరర్ ల సమస్యలపై పరిష్కార అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా 1654 మంది అతిథి అధ్యాపకులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చాలీ చాలని వేతనాలతో పనిచేయుచున్నాము. ఇంటర్ విద్యావ్యవస్థలో పనిచేయుచున్న ఇతర ఉద్యోగులతో సరిసమానంగా మేము కూడా పని చేస్తున్నప్పటికి డిసెంబర్ నుంచి మార్చి వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేస్తూ మరియు రెగ్యులర్ అధ్యాపకుల వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులకు అడ్జస్ట్మెంట్ చేయాలని కోరారు. తక్షణమే రెగ్యులర్ అధ్యాపకుల నియామకము తో డిస్టర్బ్ అయినా వారిని సీనియారిటీ ప్రకారము మల్టీ జోనల్ ప్రకారం అడ్జస్ట్మెంట్ చేయడం. అదేవిధంగా డిసెంబర్ నుంచి మార్చి వరకు పెండింగ్లో వున్న 04 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలకపల్లి మాజీ ఎంపీపీ బండ పర్వతాలు అతిథి అధ్యాపక సంఘ నేతలు కావాలి కృష్ణ, ఉడుతల బాలకృష్ణ గౌడ్, శ్రీను, నాగరాజు,గట్టు విష్ణు, హరిణి, అరుంధతి,యం రమేష్, వి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు పెన్షన్లు రాక గ్రంధాలయ సిబ్బంది ఇబ్బందులు...



జగిత్యాల మే 15 (వుదయం ప్రతినిధి) చాలీ చాలని వేతనాలతో పెన్షన్ డబ్బులతో కాలం వెళ్లదీస్తున్న గ్రంధాలయ సంస్థ ఉద్యోగులకు వేతనాలు పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు గత 2 నెలల నుంచి రాక కుటుంబ పోషణ భారంగా మారిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు గురువారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల పెన్షనర్ల సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల సక్రమంగా వేతనాలు రాక పోవడంతో గ్రంధాలయ సంస్థల ఉద్యోగులు పెన్షనర్లు నిత్యావసర సరుకుల కోసం.వైద్య సేవల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు మీ వేతనాలు పెన్షన్లు వస్తాయని నమ్మకం మాకు లేదని అప్పులు అరువు దొరక్క పస్థులు ఉండాల్సిన దయనీయ పరిస్థితిలో గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు పెన్షనర్లు కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే గ్రంధాలయ సంస్థల ఉద్యోగులకు రెండు మాసాల వేతనాలు పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ తో రాష్ట్ర ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క కు,రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ లకు ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం హరి ఆశోక్ కుమార్ పంపారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఆర్గనైజింగ్ కార్యదర్శి కే సత్యనారాయణ నాయకులు నీలగిరి జగదీశ్వర్ రావు కే మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి సంగమంలో పుష్కరాలు లాంఛనంగా ప్రారంభించారు





జయశంకర్ భూపాలపల్లి మే 15(వుదయం ప్రతినిధి) కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోచ్ఛారణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హై కోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. గురుమదానానంద సరస్వతి పీఠాధిపతులు మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. అనంతరం కాళేశ్వర, మక్తీశ్వర స్వామి, శుభానంద దేవి, సరస్వతి మాత ఆలయాలను ప్రముఖులు సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి.పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలని సూచించారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్**



నాగర్ కర్నూల్ మే 15 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం ఐడిఓసి కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తూ రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో 2025– 26 విద్యా సంవత్సరానికి 5%th, 6th, 7th 8th% తరగతులు, ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి TGMREIS అధికారిక వెబ్సైటు thmreistelangana.cgg. gov. In% ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశాల వివరాలు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 8919093468, 7995057971, 7331170384, 7995057922, 7331170833 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ గోపాల్ నాయక్ మరియు జిల్లా RLC కిరణ్మయి మరియు మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్స్ అందరూ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన పటాన్చెరు బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, మే15(వుదయం ప్రతినిధి): మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన పటాన్చెరు బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్, వెంకటేశం గౌడ్, మండల ప్రెసిడెంట్ రాజేష్, శ్రీనివాస్, కృష్ణ, పాండు యాదవ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ అడప నర్సింగరావు.

చెన్నరావుపేట. మే. 15. ( వుదయం న్యూస్. ప్రతినిధి ) ఈరోజు చెన్నారావుపేట మండలం తిమ్మరానిపాడు గ్రామంలో ఎన్టీఆర్ సర్కిల్లో నందమూరి తారక రాముని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాద భీమా కల్పించిన అందున సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి కార్డులు పంపిణీ చేసిన సందర్భంలో కార్యకర్తలను ఉద్దేశించి నర్సింగరావు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలు దిశల గర్వంగా తలెత్తుకునే విధంగా నిలబెట్టిన మహనీయుడు పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో మండలాలు ఏర్పాటు చేశారు పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం చేనేత వస్త్రాలను ధరించాలని చీర దోతి వృద్ధులకు పింఛన్లు



ఉండటానికి ఇల్లు స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహా పురుషుడు ఎన్టీఆర్ ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు కొక్కు జంపయ్య చెన్నారావుపేట మండల అధ్యక్షులు అల్లాడి వెంకటనారాయణ మాట్లాడుతూ ఈనెల 27 28 29 తారీకులలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఉన్నందున నర్సంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో కడవకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోభాస్కర్ జ్వర్నెస్ సుందరరాజ్, బాలస్వామి, రాకేష్, ప్రదీప్,లర్థమారయ్య, ప్రకాష్, వలిరియన్, దాసయ్య, సునీల్, బొటర్, తోమాస్జోజి, కిరణ్, సలోమాన్, రవి, సమ్మయ్య, కృష్ణ, జయప్రకాశ్ శౌరి రాజు సుందర్, బాలయ్య, తన్మయ్ విస్మయ్, రఫీ తదితరులు పాల్గొన్నారు

# 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి.

## ఆల్ ట్రేడ్ యూనియన్ లు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.

నర్సంపేట వుదయం ప్రతినిధి మే 15.కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు, గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డు కూడాలీ నుండి జయలక్ష్మి సెంటర్ వరకు సీఐటీయూ, బి ఆర్ టి యు, ఏఐటీయూసీ, ఏఐఎఫ్టీయూ, న్యూ, ఐఎఫ్టియు ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మూడెం మల్లేశం బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు బానోత్ సాగర్, ఏ ఐ టి సి జిల్లా నాయకులు గుంపల్లి మునీశ్వర్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ లు మాట్లాడుతూ కార్పొరేట్లకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని



పిలుపునిచ్చారు. దశాబ్ద కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కార్పొరేట్ సంస్థలకు పణంగా పెట్టి శ్రామిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా దోచుకోవడానికి మరిన్ని అదనపు లాభాలను పోగు చేసుకోవడానికి పని గంటల భారాన్ని పెంచడానికి ప్రభుత్వం సిద్ధమైందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఇరువైన దేశవ్యాప్తంగా సంఘటితమై సమ్మె చేస్తున్నారని అన్నారు. సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్, పట్టణ కార్యదర్శి రాజు, బి ఆర్ టి య జిల్లా నాయకులు పెరమండ్ల రవి, నాయిని వేణు చంద్ , బొల్లం ప్రసాద్ , అన్నం రాజు ,అనిల్, ఏఐఎఫ్టియు న్యూ నాయకులు అశోక్ ,రవి, పైడి ,ఆనంద్, ఐ ఎఫ్ టి యు నాయకులు కుమార్, ప్రదీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల్లో ముఖ్యమంత్రి ముందు నిరసనలు.?





జయశంకర్ భూపాలపల్లి మే 15(వుదయం ప్రతినిధి) కాళేశ్వరంలో జరిగే సరస్వతీ పుష్కరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు గురువారం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలలో భాగంగా సరస్వతి అమ్మవారి విగ్రహం ఆవిష్కరణకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50మంది కార్యకర్తలు నాయకులు దేవదాయ శాఖ ప్రోటోకాల్ ని మరిచారని పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటోను అధికారికంగా ముదిరించిన ఫ్లెక్సీలలో పెట్టలేదని నిరసన కార్యక్రమాలు చేపట్టారు దళిత ఎంపీ కావడంతోనే పార్టీ పెద్దలు దేవదాయ శాఖ అధికారులు చులకన భావంతో వ్యవహరిస్తున్నారని ఆందోళన చెందారు సొంత పార్టీలోనే దళిత నాయకులకు ఇలాంటి అవమానాలు ఎదురైతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కూడా ప్రోటోకాల్ కి సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళామని మళ్లీ సరస్వతి పుష్కరాలలో ప్రోటోకాల్ ని పాటించకుండా దళితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు సీఎం ముందు నిరసన తెలిపినందుకు వారిని అరెస్టు చేసి కాళేశ్వరం పోలీస్ స్టేషన్కు తరలిస్తున్నట్లు తెలిసింది.?

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి:

కరీంనగర్, మే 15(ఏ.ఎం.ఎస్): దోడ్డ కృష్ణయ్య భవనములో బీజేపీ, ఇతర అఖిలపక్ష రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, ముఖ్య నాయకుల సమావేశం గురువారం సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 20న రైతు, కార్మిక, అఖిల, మహిళ ఉద్యోగ సంఘాల పిలుపునిచ్చాయని, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

# మంత్రి తుమ్మలతో ఎమ్మెల్యే భేటీ

ఖమ్మం, మే15(వుదయం ప్రతినిధి): ఎమ్మెల్యే మట్టారాగమయి గండుగులపల్లిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో గురువారం భేటీ అయ్యారు. అనంతరం నియోజకవర్గంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.
ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# సి సి రోడ్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, మే 15,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సి.సి రోడ్ నిర్మాణానికి రూ. 22,00,000/- మంజూరు చేయించి రోడ్ ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్, ఐ మధ్, ఎం.డీ అజీమ్,
ఎం.డీ ఇమ్రన్, ఆసిఫ్ ఖాన్, శారీఫ్, జఫ్ఫార్, మహేందర్, ఎం.డి ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రతీకగా బొల్లారంను తీర్చిదిద్దుతున్నాం 15 కోట్ల రూపాయలతో గల్లి గల్లికి సిసి రోడ్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మే15(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం బొల్లారం పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో



ప్రతి గల్లీలో సిసి రోడ్లు.. అంతర్గత మురుగు నీటి కాలువలు.. ఇంటింటికి రక్షిత మంచినీరు అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధులు సుఖ్ దేవ్ తాపర్ 118 వ జయంతి వేడుకలు...



కోరుట్ల మే 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో గురువారం యువజన సంఘాలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు సుఖ్ దేవ్ తాపర్ 118 వ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సుఖ్ దేవ్భరత్ సింగ్ రాజ్ గురు లతో కలిసి బ్రిటిష్ సామ్రాజ్యంపై భారత దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేశారన్నారు వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు సుఖ్ దేవ్ఆశయాలను నెరవేర్చాలన్నారు ఈ కార్యక్రమంలో కాసోజు ప్రశాంత్ గాంధారి శ్రీనివాస్ కాసోజు ప్రతాప్ దొమ్మాటి అశోక్ ఓజ్జల గణేష్ అల్లె భాను తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గూడెంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు



బెల్లంపల్లి, మే15 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం రేచినీ గ్రామ పంచాయతీలోని గజ్జెలపల్లిలో (పివిటిజి) తోటి కులస్తులతో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ఆదేశాల మేరకు గురువారం తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఓ శ్రీనివాస్, తాండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి గిరిజనుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. భీమన్న ఆలయానికి షెడ్డు, కమ్యూటి హాల్ తో పాటు బోర్వెల్ సదుపాయాలు కల్పించాలని అధికారును కోరారు. గ్రామస్తులు చెప్పిన సమస్యలను పిఓ ఐటిడిఏ కు తెలియజేసి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు...

## జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మే 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ లో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 8 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లైబ్రరీ సెస్ ద్వారా లైబ్రరీ ల ఏర్పాటు అభివృద్ధికి కృషి చేస్తానని 35 లక్షలతో రాయికల్ పట్టణంలో సారంగాపూర్ చలిగల్ లో సైతం ఏర్పాటు చేశామని 1 కోటి రూపాయల తో జిల్లా కేంద్రం ధరూర్ క్యాంప్ లో నిర్మాణం జరుగుతుందన్నారు రాష్ట్రంలో 11వ ఎస్సీ స్టడీ సర్కిల్ బీసీ స్టడీ సర్కిల్ కూడా జగిత్యాల లో ఏర్పాటు చేసుకున్నామని
గాంధీనగర్ లో 18 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు నిర్మించుకున్నామన్నారు 16 కోట్ల తో జగిత్యాల తిప్పన్నపేట రహదారి మంజూరు చేయటం జరిగిందని జగిత్యాల పట్టణంలో లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలిని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ డిఈ నాగేశ్వర్ ఏఈ శరన్ నాయకులు బాలే శంకర్ ఆనంద్ రావు పంబాల రామ్ కుమార్ ముస్కు నారాయణ రెడ్డి డిష్ జగన్ చేట్పల్లి సుధాకర్ కోలగని సత్యం కూతురు రాజేష్ పిట్ట ధర్మరాజు దుమాల రాజ్ కుమార్ బోడ్ల జగదీష్ గిరి మహేష్ రామకృష్ణ రెడ్డి సుమన్ రావు వంశీ నక్క గంగాధర్ మ్యాకల పవన్ ఉప్పరీ రెడ్డి రాజేష్ శ్రీనివాస్ కూతురు శేఖర్ క్రాంతి ఏనుగుల రాజు భిక్షపతి రవి శంకర్ చిట్ల మనోహర్ జంగిలి శశి పులి నర్సయ్య మతీన్ రహీం నక్క అశోక్ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి మే 15(వుదయం ప్రతినిధి ) ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను గురువారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ పరిశీలించారు.





ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డును స్వాతంత్ర దినోత్సవం రోజు ఆగస్టు 15 న ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు అనుకూలంగా ఉండేందుకు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయాలని నితిన్ గడ్గరి ని అడిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ సీనియర్ నాయకులు వెల్ది జగన్ మోహన్ రావు పుచ్చకాయల సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వేంసూర్ మండల అధ్యక్షులు కాస ర చంద్రశేఖర్ రెడ్డి సొసైటీ చైర్మన్లు తక్కెళ్ళ పాటి గోపాలకృష్ణ , కూరపాటి శ్రీనివాసరావు నాని రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి ఒకరోజు జైలు శిక్ష...

జగిత్యాల మే 15 (వుదయం ప్రతినిధి) రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పుమడుగు కి చెందిన అల్లెపు వెంకట నర్సయ్య(49) అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతుండగా సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్రావు సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి కరుణాకర్ (స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్) వెంకట నర్సయ్య కు ఒకరోజు జైలు శిక్ష విధించారు

# ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నవీన్ కుమార్

కోరుట్ల మే 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ పదవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ బహు బలవంతుడైన ఆ ఆంజనేయస్వామి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగాపండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు కోరుట్ల మండల బిజెపి అధ్యక్షులు పంచరి విజయ్ కుమార్ కల్లూరు గ్రామ బూతు అధ్యక్షులు కే శేఖర్ మల్లాపూర్ మండల మాజీ అధ్యక్షులు



సత్యనారాయణ గౌడ్ జోగిన్ పల్లి వినోద్ కల్లూరు గ్రామ ప్రజలు యువకులు మహిళలు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్చెరు, మే15(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో 15 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ప్రారంభమైన డిగ్రీ పరీక్షలు

మహబూబ్నగర్, మే15(వుదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో డిగ్రీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రధాన పరీక్ష కేంద్రాలయిన ఎంవీఎస్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్విడిసి, వాసవి తదితర కళాశాలల వద్ద పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు వెరిఫికేషన్ వేగంగా జరగాలి,

**-ఇందిరమ్మ ఇండ్లపై చర్యలు వేగవంతం చేయాలి,**
**-అర్హులకి సంక్షేమ ఫలాలను చేరవేయాలి,**
**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 15(వుదయం ప్రతినిధి) గురువారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకం కు సంబందించిన లబ్ధిదారుల డెస్క్ వెరిఫికేషన్ , ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రక్రియ పై బ్యాంకర్స్, హౌసింగ్ అధికారులు , ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో, అదనపు కలెక్టర్ దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ%%.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అర్హులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం సంబంధించి బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో డెస్క్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబందించి వచ్చిన దరఖాస్తు లలోఎంత మందివి డెస్క్ వెరిఫికేషన్ చెక్ చేసారు ఇంకా ఎంత మందివి చేయాలి.. డెస్క్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం లబ్ధిదారులకు వేగంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలను అందించాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు తీసుకున్న సూచనలు నిబంధనల ప్రకారం సర్వే, వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి చెక్ లిస్ట్ ప్రకారం సరి చూసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హుల తుది జాబితా ను నియోజక వర్గ శాసన సభ్యుల అనుమతితో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇల్లు లేని అత్యంత నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించవద్దని , అనర్హులకు ఇల్లు మంజూరైన ఎడల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలితాలు పూర్తిగా అందాలని, ఎటువంటి అదనపు భారం లేకుండా పథకం యొక్క ప్రయోజనాలు వారికి చేరాలని జిల్లా కలెక్టర్ వివరించినారు.

# ప్రమాదకరంగా ఇంద్రేశం - దౌల్తాబాద్ రోడ్ తాత్కాలిక పనులకు బదులు శాశ్వత పరిష్కారం కావాలంటూ ప్రజల డిమాండ్





సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం, ఇంద్రేశం మే 15 (వుదయం ప్రతినిది)ఇంద్రేశం నుంచి దౌల్తాబాద్ వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. ఈ రహదారి నరకానికి దారిలా తయారు అయింది. ప్రతి కొద్ది మీటర్లకోసారి లోతైన గుంత వర్షం పడితే అవి నీటితో నిండి చిన్న చిన్న బావుల్లా మారతాయి. ఈ పరిస్థితుల వల్ల రోజూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా లిలిద్విచక్రవాహనదారులు గుంతల్లో చిక్కుకుని గాయపడుతున్నారులిలి. కొన్ని ఘటనల్లో తీవ్ర ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. పాఠశాల బస్సులు, వాణిజ్య వాహనాలు అధిక సంఖ్యలో వెళు ంటాయి. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా, ప్రతి సారి తాత్కాలికంగా చిన్న చిన్న మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. పాత పద్ధతిలో కొద్దిగా మట్టి పోయడం వంటి పనులు రోడ్డును శాశ్వతంగా మేలు చేయడం కాదని ప్రజలు వాదిస్తున్నారు. ఇది సాదారణ రహదారి కాదు. పలు గ్రామాలను, విద్యార్థులను, రైతులను పట్టణాలతో కలిపే కీలక రహదారి. ఈ రోడ్డు మీద ప్రయాణించాలంటే ప్రజలకి భయంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం తీసుకోవాలి అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత కాయితి శంకర్ కు శుభాకాంక్షలు...

**-సేవా చేస్తేనే సమాజంలో గుర్తింపు...**
**-జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే15 (వుదయం ప్రతినిధి) సామాజిక సేవా విభాగంలో కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డును ఏప్రిల్ 27న మహారాష్ట్ర నాసిక్ లో యూనివర్సిటీ అధికారులు అందించగా గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా గుర్తింపు లభిస్తుందన్నారు కాయితి శంకర్ కు సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డు రావడం గర్వకారణమని కొనియాడారు

## కరెంట్ షాక్ తో మృతి చెందిన యువతీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...తంబల్ల రవి

**-అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం**



అన్నపురెడ్డిపల్లి మే 15:(ఉదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలపరిధిలోగలఅబ్బుగూడెం గ్రామంలో ఈరోజు కరెంట్ షాక్ తో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన తుడుం దెబ్బ నాయకులు తంబల్ల రవి,వారు మాట్లాడుతూ అబ్బుగూడెం గ్రామానికి చెందిన మామిడి రెమెల్యా (24)అనే యువతి అన్నపురెడ్డిపల్లి ధాన్యం మార్కెట్ యార్డ్లో రోజువారీగా పనికి వెళ్లి కరెంటు షాక్ తగిలి మరణించడం చాలా బాధాకరం,ఇది అధికారుల నిర్లక్ష్యం వల్లే యువతి మరణించడం జరిగినది,నీరు పేద కుటుంబ వాళ్ళది,అందరూ ఆడపిల్లలే,తల్లి,తండ్రి లేరు,కూలి పని చేసుకొని బ్రతికే కుటుంబంలో ఇలా జరగటం చాలా బాధాకరం,ధాన్యం యార్డ్ లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి,ప్రభుత్వం స్పందించి మృత కుటుంబానికి ప్రభుత్వం తరఫు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు షేక్ జాన్ బి , కుర్రం రాము, ఇటుక సైదులు, కృష్ణ, బూరుగు కృష్ణ, మధు,గ్రామస్తులు పాల్గొన్నారు....

# పారిపోయిన దొంగ అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు



లక్షెట్టిపేట, మే 16 (వుదయం ప్రతినిధి): పట్టణంలో గత రెండురోజుల క్రితం నస్పూర్ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసులో అరెస్ట్ చేసి రిమాండుకు తరలిస్తున్న రాంమల్లే గజానంద్ అనే దొంగను పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని గురువారం సీఐ అల్లం నరేందర్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు మావల మండలానికి చెందిన వాడని, చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేస్తూ నస్పూర్ పోలీసులకు పట్టుబడ్డాడన్నారు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి లక్షెట్టిపేట జైలుకు తీసుకురాగా, పోలీసుల నుండి తప్పించుకొని పారిపోయాడన్నారు. నిందితున్ని కోసం గాలిస్తుండగా గురువారం ఉదయం బస్టాండ్ సమీపంలో ఎస్సై గోపతి సురేష్, సిబ్బందితో కలిసి దొంగను పట్టుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ సురేష్ ను, సిబ్బందిని సీఐ అభినందించారు

## రెండవ రోజు పుష్కర బ్రహ్మోత్సవాలు

**ఆలయ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య.**





ఖానాపురం మే 15 (వుదయం ప్రతినిది) మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ భూ నీలా సామెత వెంకటేశ్వరస్వామి 12వ పుష్కర బ్రహ్మోత్సవలలో భాగంగా రెండవ రోజు ఉదయం 5:00 నుంచి సాయంత్రం వరకు వివిధ రకాల పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయ అర్చక స్వామి వేణుగోపాలస్వామి అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 వరకు జరిగే 12వ పుష్కర బ్రహ్మోత్సవలలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో స్వామి కృపకు పాత్రులు కాగలరని ప్రజలకు భక్తులకు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు గిరగాని నరసయ్య, సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా తహసిల్దార్

**-తనిఖీ చేసిన ఆర్డిఓ**



మరికల్ మండల మే 15 (వుదయం ప్రతినిది) కేంద్రంలోని గురువారం ఆర్డిఓ రామచందర్ నాయక్ తహసిల్దార్ ఆఫీస్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు మరికల్ మండల తోపాటు వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు ఆదాయ కుల సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్లు ఆలస్యం అవుతున్నాయని ఆరా తీశారు మరియు మరికల్ గ్రామానికి తాసిల్దార్ ఆఫీస్ దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నందుకు ఇంటర్నెట్ సౌకర్యం రావడంలేదని అధికారులు తెలిపారు వెంటనే ఆర్డీవో స్పందించి వచ్చిన ప్రజలకు తమ తమ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు

## బాధిత కుటుంబాలకు పరామర్శ ఎర్రబెల్లి



రాయపర్తి మే 15 (వుదయం ప్రతినిధి):మండలం జెతురం తండా గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేతవత్ మన్సుర్ తండ్రి నేతవత్ తరచంద్ ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబలను పరామర్శించి, అనంతరం దుబ్బ తండాలో జగన్ నాయక్ కుమార్తె వివాహ వేడుకలో మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి , ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు మండల నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి, చందు రాము సింహాద్రి , స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర స్వామి దేవాలయం వద్ద పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



మధిర మే 15 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని విఘ్నేశ్వర స్వామి దేవాలయం వద్ద గురువారం పట్టణంలోని యర్ర లక్ష్మణరావు, వెల్లంకి ఫణిందర్ స్నేహితుల జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాలోకల్లా అన్నదానం గొప్ప కార్యక్రమాన్ని జన్మదిన సందర్భంగా పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజు, పెళ్లి రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్ర ఈశ్వరి, అనుముల మంగతాయారు, పల్లపోతు ప్రసాదరావు, లింగంపల్లి అప్పారావు, కుంచం కృష్ణారావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు. నంబూరి మురళీకృష్ణ, దొడ్డ నాగేశ్వరరావు, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో బహుజనుల రాజకీయ చైతన్యాన్ని అడ్డుకోలేరు.

**-బీ.ఎస్.పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్.**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల పోలీసులు కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా ముందస్తు అక్రమ అరెస్టులను నిరసిస్తూ బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి జయశంకర్ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వైద్యం ఆరోగ్యం అనే ప్రజల యొక్క కనీస అవసరాలను మరిచిపోయి ప్రపంచ అందగత్తెల పోటీలు నిర్వహించడానికి ఉన్న సమయం చదువుకునే విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్స్ అకాల వానలతో చేతికొచ్చిన పంటలను కోల్పోతున్న రైతులను పరామర్శించడానికి సమయం ఉండాదని ఎద్దేవ చేశారు సరస్వతి పుష్కరాలకు కోట్ల రూపాయల డబ్బుతో భక్తుల సౌకర్యాలకు పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాకపోయినా ఆగమేఘాల మీద పుష్కరాలు నిర్వహిస్తు ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు త్వరలోనే ఓటు అనే ఆయుధంతో స్థానిక సమస్త గత ఎన్నికలలో బుద్ధి చెప్తారని అన్నారు

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి అండగా ఉంటుంది.

**-ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.**



నాగర్ కర్నూల్ మే 15(వుదయం ప్రతినిధి) గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం లోనీ బోరబండ తండా, సున్నపు తండా, వడ్డే గుడిసెల ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పనుల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో భూములు, ఇల్లు కోల్పోయిన బోరబండ తండా, సున్నపు తాండా, వడ్డే గుడిసెల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావునీ ప్రజలు అభ్యర్థించారు. నార్లాపూర్ రిజర్వాయర్ లోకి నీళ్ళు వస్తున్నందున సున్నపుతాండాలోని ఇల్లు మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి జూపల్లి కృష్ణారావు అందుకు సానుకూలంగా స్పందిస్తూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో ఇల్లు నిర్మించుకునే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన ప్రజలకు పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, ప్రజలు ఎవ్వరూ కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అందుకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారుల మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రమాద బీమా చెక్ అందజేత...

**-కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ కల్పిస్తున్న గాయత్రి బ్యాంకు...**
**-గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం...**
**-కోరుట్ల ఇన్చార్జి తహసిల్దార్ ఎండి ఫారూఖ్**



కోరుట్ల మే 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల గాయత్రి బ్యాంకులో శివరాత్రి సాగర్ కు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా కలదు శివరాత్రి సాగర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా మృతుడికి గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అతని తల్లి శివరాత్రి లక్ష్మికి లక్ష రూపాయల చెక్కును కోరుట్ల ఇన్చార్జ్ తహసిల్దార్ ఎండి ఫారూఖ్ బ్రాంచ్ మేనేజర్ పి రోహిత్ ల చేతుల మీదుగా గురువారం అందజేశారు అనంతరం ఇంచార్జ్ తాహసిల్దార్ ఎండి ఫారూఖ్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు ఏటీఎంలలో నగదు అన్నివేళలా అందుబాటులో ఉంచడం ద్వారా కోరుట్ల పట్టణ పరిసర ప్రాంత ప్రజలు నగదు అవసరాలను తీరుస్తుందని ఇప్పుడు బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించి బ్యాంకింగ్ సేవలను అందించడం ద్వారా కోరుట్ల పరిసర గ్రామాల ప్రజలకు మరింత చేరువయ్యారన్నారు అనంతరం బ్రాంచ్ మేనేజర్ పి రోహిత్ మాట్లాడుతూ తక్కువవడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రామ కు అత్యధికంగా 5700 రుణాలను అందిస్తున్నామని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాలలో 22 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించామని తద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవాలని తెలియజేశారు సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో జిరాక్స్ బ్యాంకు అందే ఉచితంగా అందిస్తున్నామని కనీసం మూడు ఎకరాలు ఉన్నవారికి గరిష్టంగా 1లక్ష 50 వేల రూపాయల వరకు వ్యవసాయ రుణాలను అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు




# బిజినెస్



## స్వల్పంగా దిగి వచ్చిన పసిడి.. అదే బాటలో వెండి..

భారతీయులకు బంగారం కొనుగోలు చేయడం భలే ఇష్టం. ఈ ఇష్టంతోనే ఎటువంటి సందర్భం వచ్చినా సరే వెంటనే బంగారం నగలు కొనుగోలు చేయడనికి ఆసక్తిని చూపిస్తారు. అందుకనే ప్రతి సంవత్సరం టన్నులకు టన్నుల బంగారం మన దేశం దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ లో పరిస్థితి ఆధారంగా దేశీయంగా కూడా పసిడి వెండి ధరలపై ప్రభావం చూపిస్తాయి. పసిడి , వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. భారతీయులు బంగారం నగలను ఓ స్టేటస్ సింబల్ గా మాత్రమే కాదు ఎప్పుడైనా అనుకోని విధంగా ఆర్థిక ఇబ్బందులు కలిగే అప్పుడు బంగారం ఆదుకుంటుందని .. ఆర్థిక భరోసా ఇస్తుందని నమ్మకం. అందుకనే పండగలు, పెళ్ళిళ్ళు, శుభకార్యాలు ఇలా ఏ సందర్భం వచ్చినా .. ఇంకా చెప్పాలంటే ఎప్పుడు డబ్బులు ఉంటే అప్పుడు.. ఏడాది పొడవునా బంగారాన్ని కొనుగోలు చేయడానికి ఆసక్తినిమ చూపిస్తూ ఉంటారు. అదే సమయంలో ప్రస్తుతం బంగారం, వెండిపై పెట్టుబడులను పెట్టడానికి ముదుపర్లు ఆసక్తిని చూపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బంగారం ధర ఆల్ టైం హైకి చేరుకొని పసిడి ప్రియులకు షాక్ ఇచ్చింది. అయితే అంతర్జాతీయ మార్కట్ లో డాలర్ బలపడడంతో నేడు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. హైదరాబాద్ లో గురువారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,040 ఉండగా.. 24 క్యారెట్ల (మేలిమి బంగారం) 10 గ్రాముల బంగారం ధర రూ.96,050 లుగా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, పొద్దుటూరులలో కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 88,040గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,200 లుగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 88,040 వద్ద ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 96,050 వద్ద కొనసాగుతోంది.

ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన కేరళ, కోల్ కతా, పూణే, బెంగళూరు లో కూడా కొనసాగుతున్నాయి. బంగారంతో పాటు వెండి కూడా మంచి ఆదరణ ఉంది. ఎటువంటి సందర్భం వచ్చినా బహుమతులుగా వెండి వస్తువులు ఇవ్వడానికి ఆసక్తిని చూపిస్తారు. అయితే గతంలో కంటే ఇప్పుడు వెండితో



రకరకాల ఆభరణాలను తయారు చేస్తున్నారు. ఇవి నేడు ట్రెండీగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కిలో వెండి ధర ఒకానొక సమయంలో లక్ష దాటింది కూడా.. ఈ నేపథ్యంలో నేటి వెండి ధర ఎలా ఉన్నదో తెలుసుకుందాం.. దేశ వ్యాప్తంగా పసిడి బాటలో నడుస్తూ వెండి ధర స్వల్పంగా దిగి వచ్చింది. ఈ నేపథ్యంలో రోజు గురువారం కేజీ వెండి ధర రూ. 1,08,900లు ఉండగా.. ఇదే ధర కేరళ, చెన్నై లో కూడ ఉంది. అయితే దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,800 ఉంది. ఇదే ధర కోల్ కతా, బెంగుళూరు లో కొనసాగుతోంది.

## వడ్డీ రేట్ల తగ్గింపు అనివార్యం..!



రుణ గ్రహీతలపై హెచ్చు వడ్డీ రేట్ల భారాన్ని తగ్గించడానికి సమయం అసన్నమయ్యింది. ఇటీవల కాలంలో ద్రవ్యోల్బణం సూచీ తగ్గుముఖం పట్టడంతో వడ్డీ రేట్లకు కోత పెట్టడానికి వీలుంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయింది. సాధారణంగా అల్ప స్థాయిలో ద్రవ్యోల్బణం, తక్కువ వడ్డీ రేట్లు జిడిపి వృద్ధికి మద్దతును అందిస్తాయి. దీంతో ప్రజల వద్ద ఆదాయాలు పెరగడంతో కొనుగోళ్లకు మద్దతు లభించనుంది. ఈ నేపథ్యంలో వడ్డీ రేట్ల తగ్గింపు అనివార్యమని నిపుణులు సూచిస్తున్నారు. బుధవారం కేంద్ర గణంకాల శాఖ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతానికి దిగివచ్చింది. ఇది 2019 జులై నాటి కనిష్ట స్థాయి. మరోవైపు టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యుపిఐ) తగ్గింది. గడిచిన ఏప్రిల్‌లో డబ్ల్యుపిఐ 0.85 శాతానికి పరిమితమై 13 నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం నెలలో ఇది 2.05 శాతంగా చోటు చేసుకుంది. ముఖ్యంగా అహార ఉత్పత్తుల ధరలు దిగిరావడమే ఇందుకు కారణం. మార్చిలో 4.66 శాతంగా ఉన్న అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం, ఏప్రిల్‌లో 2.55 శాతానికి తగ్గింది. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 3.07 శాతం నుంచి 2.62 శాతానికి దిగివచ్చింది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం ఏకంగా 0.20 శాతం నుంచి మైనస్ 2.18 శాతానికి పడిపోవడం విశేషం. ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో మార్పులు చేస్తుంది. రిటైల్, టోకు ద్రవ్యోల్బణం దిగిరావడంతో ఆర్‌బిఐ ఎంపిసి ద్రవ్య సమీక్షల్లో రెపోరేటు మరింత దిగిరానుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం లేదా 25 బేసిస్ పాయింట్లు చొప్పున మొత్తం అర శాతం తగ్గించింది. ఫలితంగా ఎట్టకేలకు రెపో రేటు 6 శాతానికి దిగివచ్చింది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినందున రిజర్వు బ్యాంక్ వడ్డీ రేట్లను భారీగా తగ్గించడానికి వీలుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రీసెర్చ్ ఇటీవల పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 3 శాతం దిగువకు తగ్గొచ్చని తెలిపింది. ఇదే పరిస్థితి కొనసాగితే వడ్డీ రేట్లను 125 బేసిస్ పాయింట్లు (1.25 శాతం) తగ్గించడానికి వీలుందని పేర్కొంది. జూన్-ఆగస్టు సమయంలో 75 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్ల తగ్గింపును అంచనా వేస్తున్నాము. ద్వితీయార్థంలో మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించడానికి వీలుందని పేర్కొంది.




## మైక్రోసాఫ్ట్‌లో 6వేల మందికి ఎసరు

ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వేలాది మంది ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా తమ సిబ్బందిలో మూడు శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో దాదాపు 6,000 మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. 2023లో 10,000 మందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు కానుంది. మైక్రోసాఫ్ట్‌లో 2024 జూన్ నాటికి 2.28 లక్షల మంది సిబ్బంది పని చేస్తోన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో కూడా పనితీరు ఆధారంగా పలువురు ఉద్యోగులను సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూనే ఉంటామని మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో మధ్యస్థ స్థాయి మేనేజ్‌మెంట్ ఉద్యోగులపై అధిక ప్రభావం పడనుందని తెలుస్తోంది.

## ఏజీఐ గ్రూప్‌తో స్టాండర్డ్ గ్లాస్ ఒప్పందం



హైదరాబాద్ కేంద్రంగా ఉన్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ (ఎస్‌జీఎల్‌టీఎల్).. జపాన్‌కు చెందిన ఏజీఐ గ్రూప్, దాని అనుబంధ సంస్థ జీఎల్ హాక్కోతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పంద కాలపరిమితి 20 సంవత్సరాలని తెలిపింది. ఒప్పందంలో భాగంగా జీఎల్ హాక్కోకు చెందిన గ్లాస్-లైన్డ్ షెల్, ట్యూబ్ హీట్ ఎక్స్ఛేంజర్స్‌ను భారత్‌లో తయారు చేయటంతో పాటు మార్కెట్ చేయనున్నట్లు స్టాండర్డ్ గ్లాస్ తెలిపింది. ఇప్పటి వరకు ఈ స్పెషలైజ్డ్ పరికరాలను పూర్తిగా దిగుమతి చేసుకుంటూ వస్తున్నామని, భారత్‌లో తొలిసారిగా స్లాండర్డ్ గ్లాస్ వీటి తయారీ, విక్రయాలను చేపడుతోందని సంస్థ ఎండీ నాగేశ్వర రావు తెలిపారు. ఏజీఐ, జీఎల్ హాక్కోతో కుదుర్చుకున్న ఒప్పందం తమకే కాకుండా భారత ఫార్మాస్యూటికల్, కెమికల్ రంగాలకు ఎంతో మేలు చేకూర్చనుందన్నారు. గ్లాస్-లైన్డ్ షెల్, హీట్ ఎక్స్ఛేంజర్స్‌కు అంతర్జాతీయంగా 200 కోట్ల డాలర్ల మార్కెట్ ఉండగా.. ఒక్క భారత్‌లోనే రూ.2,000 కోట్ల మార్కెట్ ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నాటికి హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న కొత్త ప్లాంట్‌లో ప్రతి నెల 200 యూనిట్ల సామర్థ్యంతో ఈ ఉత్పత్తుల తయారీని చేపట్టాలని చూస్తున్నట్లు నాగేశ్వర రావు తెలిపారు.

## బీమా రంగంలోకి అపోలో 24/7

నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంతో బీమా రంగంలోకి ప్రవేశిస్తున్నామని అపోలో హెల్త్‌కో సిఇఒ మాధివనన్ బాలకృష్ణన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే హెల్త్, లైఫ్, జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలను అందుబాటులోకి తేనున్నామని చెప్పారు. అపోలో హెల్త్‌కో ద్వారా రాబోయే రెండు నెలల్లో 12 బీమా సంస్థల నుంచి బీమా ఉత్పత్తులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొదటి ఏడాదిలో రూ.80 కోట్ల ఆదాయం సాధించాలని నిర్దేశించుకున్నామన్నారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గించడం, చెల్లింపుల సౌలభ్యాన్ని పెంచడంలో భాగంగా అపోలో 24/7 దేశంలోనే తొలిసారి 'హెల్త్-ఫస్ట్ క్రెడిట్ కార్డ్'ను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్డ్ ద్వారా లక్షలాది మంది వినియోగదారులు ఆరోగ్య సేవలు మరింత సులభంగా పొందగలుగుతారని చెప్పారు.



## ఒడుదుడుకుల్లోనూ లాభాలొచ్చాయ్

దేశీయ మార్కెట్ సూచీలు బుధవారం తీవ్ర ఊగిసలాటలకు లోనైనప్పటికీ లాభాలు నమోదు చేశాయి. గత నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 6 ఏళ్ల కనిష్ఠ స్థాయి 3.16 శాతానికి తగ్గడం, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడులు కొనసాగడంతో పాటు మెటల్, ఇండస్ట్రియల్ రంగ షేర్లలో భారీగా కొనుగోళ్లు ఇందుకు దోహదపడ్డాయి. సెన్సెక్స్ 182.34 పాయింట్ల వృద్ధితో 81,330.56 వద్ద స్థిరపడగా.. నిఫ్టీ 88.55




పాయింట్ల లాభంతో 24,666.90 వద్ద ముగిసింది. ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3.79 లక్షల కోట్లు పెరిగి రూ.434.89 లక్షల కోట్లకు (5.10 లక్షల కోట్ల డాలర్లు) చేరింది. భారత్ జపాన్‌ను వెనక్కి నెట్టి ఆసియాలో అత్యంత ప్రాధాన్య ఈక్విటీ మార్కెట్‌గా నిలిచింది. బ్యాంక్ ఆఫ్ అమెరికా తాజాగా నిర్వహించిన ఆసియా ఫండ్ మేనేజర్ సర్వేలో ఈ విషయం వెల్లడైంది. సర్వేలో పాల్గొన్న ఫండ్ మేనేజర్లలో 42 శాతం భారత ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులకు మొగ్గుచూపారు. ఈ విషయంలో జపాన్ రెండో స్థానానికి జారుకోగా.. గతనెల అట్టడుగు స్థాయిలో నిలిచిన చైనా మళ్లీ మూడో స్థానానికి ఎగబాకింది.

# జాతీయం – అంతర్జాతీయం

## మహిళలు రాఫెల్‌ను నడిపినప్పుడు..

### ఆర్మీ లీగల్ పోస్టులు ఎందుకు ఇవ్వరు

న్యూఢిల్లీ : భారత వైమానిక దళంలో ఒక మహిళ రాఫెల్ యుద్ధ విమానాన్ని నడపగలిగినప్పుడు, ఆర్మీలోని జడ్జి అడ్వకేట్ జనరల్ (లీగల్) పోస్టుల్లో కొద్దిమంది మహిళా అధికారులు మాత్రమే ఎందుకు వున్నారని సుప్రీంకోర్టు బుధవారం కేంద్రాన్ని నిలదీసింది. ఈ పోస్టుల్లో మహిళలు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఈ పోస్టులకు 50–50 నిబంధన వర్తించినప్పటికీ మహిళలను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించింది. ఇద్దరు మహిళా అధికారులు అర్షనూర్ కౌర్, ఆస్థా త్యాగి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ నెల 8న తమ తీర్పును రిజర్వ్ చేసింది. ఆ ఇద్దరు మహిళా అధికారులు ఆర్మీలోని జడ్జి అడ్వకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం నిర్వహించిన పరీక్షల్లో వరుసగా 4, 5 ర్యాంకులు సాధించారు. పురుషుల కన్నా మెరిట్ ఎక్కువగా ఉన్నప్పటికీ, మహిళలకు కేటాయించిన ఖాళీలు తక్కువగా ఉండటం వల్ల జెఎజి విభాగానికి తమను ఎంపిక చేయలేదని వారు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఖాళీలను భర్తీ చేసే విషయంలో మహిళలు, పురుషుల మధ్య గల అసమానతలను ఈ పిటిషన్‌లో వారు సవాలు చేశారు. మొత్తం ఆరు పోస్టులకు గానూ మహిళలకు మూడు ఖాళీలే ఉన్నందున వారిని ఎంపిక చేయలేమని అధికారులు చెప్పారని తెలిపారు. భారత వైమానిక దళంలో ఒక మహిళ రాఫెల్ యుద్ధ విమానం నడపడానికి అనుమతి ఉంటే,



జెఎజిలో ఎక్కువ మంది మహిళలను అనుమతించడంలో ఆర్మీకి కష్టమేముందని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. జెఎజి పోస్టులు లింగభేదంతో సంబంధం లేని తటస్థ పోస్టులైనప్పటికీ.. మహిళలకు ఎందుకు తక్కువ పోస్టులు కేటాయించారని ప్రశ్నించింది. పురుషులు, మహిళలు ప్రాతిపదికన ఖాళీలను విభజించడం వల్ల అధిక అర్హత కలిగిన మహిళా అభ్యర్థులను ఆ పోస్టులకు తీసుకోనప్పుడు.. వాటిని లింగ తటస్థ పోస్టులని ఎందుకు పిలుస్తారని ధర్మాసనం ప్రశ్నించింది.

## కేబినెట్‌లో భారతీయ కెనడియన్లకు కీలక శాఖలు

కెనడా ప్రధాని మార్క్ కార్నీ తన క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. కొత్త కేబినెట్‌లో భారతీయ –కెనడియన్లు అనితా ఆనంద్, మణీందర్ సిద్ధూలు కీలకమైన మంత్రిత్వ శాఖలను పొందారు. మంగళవారం ప్రకటించిన కొత్త కేబినెట్‌లో అనితా ఆనంద్ విదేశాంగ మంత్రిగా, సిద్ధు అంతర్జాతీయ వాణిజ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలకు ముందు అనితా ఆనంద్ ఆవిష్కరణలు, సైన్స్ మరియు పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. గతంలో రక్షణ మంత్రి సహా పలు పదవులను నిర్వహించారు. ప్రస్తుతం పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మెలానీ జోలీ స్థానంలో ఆమె నియమితులయ్యారు. కెనడా విదేశాంగ మంత్రిగా నియమితులవడం తనకు గౌరవంగా ఉందని, కెనడియన్లకు సురక్షితమైన, న్యాయమైన దేశాన్ని అందించేందుకు ప్రధాని కార్న్, తమ బృందంతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని అనితా ఆనంద్ ఎక్స్‌లో పేర్కొన్నారు. అంతర్జాతీయ వాణిజ్యమంత్రిగా నియమితులవడం జీవితకాల పురస్కారంగా భావిస్తున్నానని ప్రమాణస్వీకారం అనంతరం సిద్ధు ఎక్స్‌లోపేర్కొన్నారు. వాణిజ్యాన్ని వైవిధ్యపరచడానికి, కొత్త ప్రపంచ మార్కెట్లను చేరుకోవడంలో కెనడియన్ వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి, ఉపాధి కల్పనలో సహాయపడటానికి తనపై వుంచిన విశ్వాసానికి కృతజ్ఞుడినని పేర్కొన్నారు. ఏప్రిల్ చివరి వారంలో జరిగిన కెనడా ఎన్నికల్లో లిబరల్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కెనడా ప్రధానిగా మార్క్ కార్నీ బాధ్యతలు చేపట్టారు. రెండు వారాల తర్వాత ఆయన కేబినెట్ పునర్వ్యవస్థీకరణను ప్రకటించారు

## బిఎస్‌ఎఫ్ జవాన్ ను సురక్షితంగా భారత్‌కు అప్పగించిన పాక్

న్యూఢిల్లీ : ఏప్రిల్ లో అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దు దాటి , పాక్ భుభాగంలోకి ప్రవేశించడంతో పాకిస్తాన్ రేంజర్లు అరెస్ట్ చేసిన బీఎస్ ఎఫ్ జవాన్ ను సురక్షితంగా మనదేశానికి అప్పగించారు. సరిహద్దు భద్రతా దళానికి చెందిన పూర్ణమ్ కుమార్ షాను బుధవారం అటారీలోని చెక్ పోస్ట్ వద్ద భారతీయజవాన్లకు పాక్ ఆర్మీ అప్పగించింది. 2025 ఏప్రిల్ 23న బిఎస్ ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షాను పాకిస్తాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఉదయం 10–30 గంటల ప్రాంతంలో అమృత్ సర్ లోని జాయింట్ చెక్ పోస్ట్ వద్ద భారతదేశానికి అప్పగించారు. అప్పగించ శాంతియుతంగా, ప్రొటోకాల్ ప్రకారం జరిగినట్లు బీఎస్ ఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. పూర్ణమ్ కుమార్ షా పాక్ భుభాగంలో ప్రవేశించినప్పుడు యూనిఫామ్ లో ఉన్నాడు. అతని చేతిలో సర్వీస్ రైఫిల్ ఉంది. 40 ఏళ్ల జవాన్ 17 ఏళ్లుగా బిఎస్ ఎఫ్ లో పనిచేస్తున్నాడు. అతడి స్వస్థలం పశ్చిమ బెంగాల్ లోని హుగ్లీ. జమ్మూకశ్మీర్ లోని పహల్గాం లో టెర్రరిస్ట్ ల దాడిలో 26 మంది పర్యాటకులు చమిపోయిన ఒకరోజు తర్వాత అంటే ఏప్రిల్ 23న పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ లో విధులు నిర్వహిస్తున్న బిఎస్ ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా అనుకోకుండా సరిహద్దు దాటాడు. ఆ టెర్రరిస్ట్ దాడి వల్ల రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు హెచ్చడంతో జవాన్ అప్పగింతలో జాప్యం జరిగింది. జమ్మూకశ్మీర్ నుంచి గుజరాత్ వరకూ దాదాపు 2,323 కిలోమీటర్ల మేరకు భారత్ – పాక్ సరిహద్దు ను బీఎస్ ఎఫ్ జవాన్లు నిర్విరామంగా కాపాడతారు. గస్తీ సమయంలో బీఎస్ ఎఫ్ జవాన్లు పొరపాటున సరిహద్దు దాటడం, ఉభయపక్షాల మధ్య ఫ్లాగ్ మీటింగ్ తర్వాత అప్పగించడం సాధారణమే.



## జైషే చీఫ్ మసూద్‌కు రూ.14కోట్ల ఎక్స్‌గ్రేషియా



పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో జైషే మహమ్మద్ సంస్థ చీఫ్ మసూద్ అజార్ కుటుంబ సభ్యులతోపాటు అతడి సన్నిహితులు మొత్తం 14 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్ దాడుల్లో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకుంది మృతులు ఒక్కొక్కరికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో జైషే మహమ్మద్ సంస్థ చీఫ్ మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు ఎక్స్‌గ్రేషియాగా ప్రభుత్వం తరపున అందనుంది. మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడి చేసింది.

ఈ దాడిలో దాదాపు 100 మందికిపైగా మరణించినట్లు భారత్ వెల్లడించింది. అయితే ఈ దాడిలో మసూద్ అజార్ సోదరుడు అబ్దుల్ రవుఫ్ అజార్‌తో పాటు అతని ఇద్దరు బావలు మరణించారు. అయితే ఈ అబ్దుల్ రవుఫ్ అజార్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా భారత్ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం హైజాక్ పథక రచనలో ఇతడు కీలక సూత్రదారి.



## కల్నల్ ఖురేషీపై బిజెపి మంత్రి అనుచిత వ్యాఖ్యలు

భోపాల్ : ఆపరేషన్ సిందూర్‌లో కీలకంగా వ్యవహరించిన ఇండియన్ ఆర్మీకి చెందిన మహిళా అధికారి కల్నల్ సోఫియా ఖురేషీని అప్రతిష్టపాలు చేసేలా 'ఉగ్రవాదుల సోదరి' అంటూ మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రి, బిజెపి సీనియర్ నేత విజయ్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. చివరకు మధ్యప్రదేశ్ న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. కల్నల్ సోఫియా ఖురేషిపై వ్యాఖ్యలు చేసిన మంత్రి విజయ్ షాపై నాలుగు గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మధ్యప్రదేశ్ హైకోర్టు రాష్ట్ర పోలీసులను ఆదేశించింది. ఈ విషయాన్ని తమకు తాముగా పరిగణనలోకి తీసుకున్న కోర్టు తీవ్రమైన క్రిమినల్ అభియోగాల కింద కేసు నమోదు చేయాలని డిజిపి కైలాష్ మక్వానాను ఆదేశించింది. ఈ నేపథ్యంలో విజయ్ షాపై చర్యలు తీసుకునే అంశాన్ని యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాక్ ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి పాత్రికేయులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించిన అధికారులలో సైనిక దళానికి చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ ఒకరు. మంత్రి విజయ్ షా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందువులపై అమానుష హత్యాకాండకు ప్రతీకారం తీర్చుకు నేందుకు ప్రధాని నరేంద్ర మోడీ 'ఉగ్రవాదుల మతానికి చెందిన ఓ సోదరి'ని పంపారని వ్యాఖ్యానించారు. 'ఉగ్రవాదులు హిందువులను చంపేశారు. దీనికి స్పందించిన ప్రధాని మోడీ వారి (ఉగ్రవాదు లు) సోదరిని సైనిక విమానంలో పంపి ఇళ్లలో ఉండగా దాడి చేయించారు. వాళ్లు మన సోదరీమణులను వితంతువులుగా మార్చారు. అందువల్ల మోడీ వారి మతానికి చెందిన సోదరిని వారికి గుణపాఠం చెప్పేందుకు పంపారు' అని విజరు షా అన్నారు. తీవ్రమైన విమర్శలు, ఖండనలు వెల్లువెత్తడంతో ఆయన క్షమాపణలు చెప్పారు.

## సింధూను వదలండి

### భారత విదేశాంగశాఖకు పాక్ జలవనరుల మంత్రిత్వశాఖ లేఖ

న్యూఢిల్లీ: సింధు నదీ జలాల ఒప్పందం రద్దు నిర్ణయం పునః పరిశీలించాలని పాకిస్థాన్ బుధవారం భారతదేశాన్ని అభ్యర్థించింది. పహల్గాం ఉగ్రదాడి తరువాతి దశలో భారతదేశం ఈ ఒప్పందం నిలిపివేసింది. దీనితో నెలకొన్న సంక్షోభం గురించి భారతదేశం తక్షణం పరిశీలించాల్సి ఉందని పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వశాఖ ఇప్పుడు భారత విదేశాంగ మంత్రిత్వశాఖకు లేఖ రాసింది. ఈ లేఖను అత్యవసర ప్రాతిపదికన పరిశీలించాలని, ఇంతకు ముందటి నిర్ణయాన్ని సమీక్షించాలని ఇందులో తెలిపారు. సింధూ ఒప్పందంపై భారత్ కీలక నిర్ణయంతో నీళ్ల నిలిపివేత ఈ క్రమంలో పాకిస్థాన్‌లోని జలాశయాల్లోకి క్రమేపీ నీరు తగ్గడం , ప్రధాన జల విద్యుత్ కేంద్రాలలో ఉత్పత్తి ప్రమాదకర క్షీణత దశకు చేరుకుంటూ ఉండటంతో పాక్ ఇప్పుడు భారత్‌తో దాదాపుగా కాళ్లబేరానికి వచ్చినంత పనిచేసింది. దయచేసి పరిశీలించండని కోరారు. ఒప్పందం నిలిపివేత తమ దేశానికి జల సంక్షోభం తెచ్చిపెడుతుందని ఈ లేఖలో పాకిస్థాన్ తెలియచేసుకుంది . సింధూ జలాల నిలిపివేత జరిగితే సింధూ నదిలో రక్తం పారుతుందని పాక్ మాజీ మంత్రి ఒకరు వ్యాఖ్యానించారు. దీనికి స్పందనగా ఇటీవలే ప్రధాని మోడీ నీళ్ల నెత్తురు కలిసి ప్రవహించవని బదులు ఇచ్చారు. ఉగ్రవాదానికి ఊతం నిలిపివేసి, దీనిని నిరూపించుకుంటేనే సింధూ జలాల ఒప్పందం తిరిగి కుదురుతుందని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. 1960లో సింధూ ఒప్పందం కుదిరింది. దీని మేరకు పలు నదుల్లో ప్రవాహ వాటాలపై నిర్ణయం ఖరారు అయింది. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని నిలిపివేసేంత వరకూ, తమ దేశం అత్యంత వ్యూహాత్మకంగానే అంతర్జాతీయ ప్రామాణికలతోనే సింధూ ఒప్పందాన్ని అటకెక్కిస్తుందని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణదీప్ జైస్వాల్ ఇటీవల తెలిపారు, ఇక పాకిస్థాన్ నుంచి ఇప్పుడు వెలువడ్డ లేఖపై భారత వివేశాంగ మంత్రిత్వశాఖ ఏ విధంగా స్పందిస్తుందనేది ఇప్పటికైతే స్పష్టం కాలేదని అధికారులు తెలిపారు.

## పాక్‌కు టర్కీ సాయం

ఆపరేషన్ సిందూర జరిగీ జరగకముందే టర్కీకి చెందిన అత్యంత అధునాతన శక్తివంతమైన యుద్ధనౌక ఒకటి వచ్చి పాకిస్థాన్ కరాచీ రేవులో లంగరు వేసుకు నిలిచింది. ఇక భారతదేశానికి వ్యతిరేకంగా పాక్ సైన్యం సాగించిన దాడులకు వెనుక ఉండి ఈ ఇస్తాంబుల్ వాలా టర్కీ నేత ఎర్డోగాన్ అదేపనిగా సైనిక సాయానికి అర్రులుసాచాడు. ఆయనకు ఏ క్షణంలో భారత్ పట్ల ఆగ్రహం అంతకు మించిన అక్కసు నెలకొందో తెలియక విశ్లేషకులు తల్లడిల్లారు. ఇటీవల భారతీయ సైనిక బలగాలు ప్రయోగించిన అనేక క్షిపణులు నేలకూల్చిన డ్రోన్లలో అత్యధిక సంఖ్యలో టర్కీ డ్రోన్లు ఉండటం కీలకం అయింది. సాంకేతిక పరిజ్ఞానం సాధనాసంపత్తి ఏ మేరకు ఉందో తెలియదు కానీ టర్కీ విరివిగా పంపిన డ్రోన్లు అనేకం పతనం చెందాయి. పలు చోట్ల వీటి అవశేషాలు వెలుగులోకి వచ్చాయి. డ్రోన్లనే కాకుండా టర్కీవాలాలు వీటిని నడిపే నిర్వాహకులు ఛోదకులు ఇతర సాంకేతిక సిబ్బందిని కూడా తమ మిత్రదేశానికి తరలించి తాము సైతం ఈ భారత్‌పై యుద్ధంలో అని చాటుకోవడం ఇప్పుడు టర్కీ నేత కు భారత్ పట్ల నిండుకుని ఉన్న పరిపూర్ణ విద్వేషానికి ప్రతీక అయింది. 350కు పైగా డ్రోన్లను పాకిస్థాన్‌కు టర్కీ తరలించినట్లు గుర్తించారు. టర్కీ డ్రోన్ల శకలాల ఫోటోలను ఇప్పుడు భారతీయ సైన్యం అధికారికంగా మీడియాకు పంపించింది. ఏ వేదికపై అవకాశం దక్కినా భారత్‌కు వ్యతిరేకంగా నిందలు దిగడం, కశ్మీర్ పాక్ హక్కు అని చెప్పడం ఎర్డోగావ్ మిత్రకృత్యంఅయింది. ఇందులో భాగంగానే డ్రోన్లను పంపించారు. ఈ డ్రోన్లను తీసుకుని పాక్ వైమానిక బలగాలు భారతీయ భూభాగంపైకి దాడులకు తెగబడింది. ఇక ముగ్గురు నలుగురు టర్కీ వాలాలు కూడా డ్రోన్ల ఆపరేటర్లుగా ఉండి, భారత్ దెబ్బకు బలి అయ్యారు. పాకిస్థాన్ టర్కీ నుంచి బైరక్తర్ టిబి 2, ఇహా డ్రోన్లను పంపించింది. ఈ డ్రోన్లు దూర ప్రాంతాలకు చొచ్చుకువెళ్లగలవు. ప్రత్యేకించి భారతీయ సైనిక స్థావరాలను దెబ్బతీసేందుకు, లేదా అయోమయం సృష్టించేందుకు, సైనిక బృందాలకు సరఫరాల నిలిపివేతకు వాడతారని వెల్లడైంది.

## యుపిలో సెమీకండక్టర్ యూనిట్

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని జెవార్‌లో రూ. 3,706 కోట్లతో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం నాడిక్కడ ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ హెచ్‌సిఎల్ %–% ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్ ప్లాంట్ మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్, ఇతర పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌లను తయారుచేస్తుందని అన్నారు. ఇప్పటికే ఐదు సెమీకండక్టర్ యూనిట్లు నిర్మాణంలో



అధునాతన దశలో ఉన్నాయని పేర్కొన్నారు. జెవార్‌లో ఏర్పాటుచేసే ప్లాంట్ ఆరో సెమీకండక్టర్ యూనిట్‌గా నిలుస్తుందని అన్నారు. ఈ యూనిట్ నెలకు 20,000 వేఫర్‌లను ప్రాసెస్ చేస్తుందని, దాదాపు 2,000 ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు.

## మణిపూర్‌లో 10 మంది ఉగ్రవాదులు హతం

చందేల్ : మణిపూర్‌లోని చందేల్ జిల్లాలో అస్సాం రైఫిల్స్ యూనిట్ కి, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 10 మంది ఉగ్రవాదులు మరణించారని అధికారులు తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్మీ తూర్పు కమాండ్ ఎక్స్ లో పోస్ట్ చేసింది. "ఇండో–మయన్మార్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న చందేల్ జిల్లా ఖెంగ్‌జోయ్ తహసీల్‌లోని న్యూ సమతాల్ గ్రామం సమీపంలో సాయుధ క్యాడర్ల కదలికలపై నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా, స్పియర్ కార్ప్స్ ఆధ్వర్యంలోని అస్సాం రైఫిల్స్ యూనిట్ మే 14న ఆపరేషన్ ప్రారంభించింది" అని తెలిపింది. ఆపరేషన్ సమయంలో జరిగిన కాల్పుల్లో 10 మంది ఉగ్రవాదులు మృతి చెందగా, భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. కోహిమాలో ఉన్న డిఫెన్స్ పిఆర్ఓ గురువారం ఉదయం పిటిఐతో మాట్లాడుతూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని,. అది ముగిసిన తర్వాత వివరాలను తెలియజేస్తామని తెలిపారు.

## బస్సులో అగ్నిప్రమాదం.. ఐదుగురు ప్రయాణీకులు మృతి

లక్నో : ఉత్తరప్రదేశ్ లక్నోలో గురువారం ఓ డబుల్ డెక్కర్ బస్సులో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం వల్ల ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు ప్రయాణీకులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. లక్నోలో కిసాన్‌పాత్ వద్ద ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ బస్సు బీహార్ నుంచి ఢిల్లీకి వెళుతుంది. ఈ ఘటనకు సంబంధించి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిపున్ అగర్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'బీహార్‌లోని బెగుసరారు నుండి ఢిల్లీకి వెళుతున్న ఓ ప్రైవేటు స్లీపర్ బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి.

ఈ బస్సులో 60 నుచి 70 మంది ప్రయాణీకులున్నారు. అయితే ఈ అగ్నిప్రమాదం వల్ల ఐదురుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఇద్దరు మహిళలతోపాటు, ఓ ప్రయాణీకుడు మృతి చెందారు' అని ఆయన అన్నారు.

## భారత్–పాక్ కలిసి డిన్నర్ చేస్తే..

### ఉద్రిక్తతలు తగ్గుతాయి:

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా.. భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చెప్పట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి భారత్ దాడి చేసింది. ఈ నేపథ్యంలో భారత–పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో రెండు ప్రభుత్వాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంతో పరిస్థితులు కాస్త అదుపులోకి వచ్చాయి. కానీ, ఎప్పుడు ఏం జరుగుతుందో అని అంతా భయపడుతున్నారు. అయితే భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గడానికి తానే కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. తాజాగా భారత్ –పాకిస్థాన్ ల మధ్య నెలకొన్న పరిస్థితులు ప్రశాంతంగా మాట్లాడాలి అంటే.. ట్రంప్ ఓ సలహా ఇచ్చారు.



భారత్–పాక్ దేశాల అగ్రనేతలు తను ఏర్పాటు చేసే డిన్నర్‌కు హాజరు కావాలని ట్రంప్ పేర్కొన్నారు.

ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత్, పాక్‌ల శాంతి చేకూరాలని కాల్పుల విరమణ ఒప్పందం జరిగేలా చేశామని అన్నారు. భారత్, పాక్ రెండు శక్తివంతమైన దేశాలు.. యుద్ధం ఆపితే వ్యాపారాలు చేసుకుందాం అని సలహా ఇచ్చామని తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య కూడా యుద్ధం ఆపడానికి చర్చలు జరుపుతున్నామని అన్నారు.

# చక్కని ఆరోగ్యం

## గుండె ఆరోగ్యంగా ఉండాలా.. తులసి ఆకులను ఇలా తీసుకోండి..



తులసి, లేదా హోలీ బాసిల్, ఆయుర్వేదంలో అత్యంత పవిత్రమైన ఔషధ గుణాలు కలిగిన మొక్కగా పరిగణించబడుతుంది. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అనేక ప్రయోజనాలను అందిస్తుంది, ముఖ్యంగా దీనిని సరైన విధంగా తీసుకుంటే రెట్టింపు ఫలితాలను పొందవచ్చు. తులసి ఆకులను ఖాళీ కడుపుతో తీసుకోవడం, తులసి టీగా తాగడం వల్ల రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యం శ్వాసకోశ ఆరోగ్యం మెరుగుపడతాయి. సరైన విధంగా మితంగా తీసుకుంటే, తులసి ఆకులు రెట్టింపు ప్రయోజనాలను అందిస్తాయి. తులసి ఆకులను ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల శరీర ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుంది. 3-4 తాజా తులసి ఆకులను బాగా కడిగి, నీటితో మింగడం లేదా తులసి నీటిని తాగడం ద్వారా శరీరంలోని విషపదార్థాలు తొలగిపోతాయి. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది మరియు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తులసిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి, ఇది వైరల్ ఇన్ఫెక్షన్లు మరియు జలుబు వంటి సమస్యలను నివారిస్తుంది. తులసి ఆకులతో టీ తయారు చేసుకోవడం మరొక అద్భుతమైన మార్గం. 5-6 తులసి ఆకులను నీటిలో వేసి, 8-10 నిమిషాల పాటు మరిగించి, తేనె లేదా నిమ్మరసం జోడించి తాగవచ్చు. ఈ టీ కెఫిన్ రహితం, ఒత్తిడిని తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. తులసిలోని అడాప్టోజెన్ గుణాలు నాడీ వ్యవస్థను శాంతపరుస్తాయి, ఆందోళన నిద్రలేమి సమస్యలను తగ్గిస్తాయి. తులసి ఆకులు చర్మ ఆరోగ్యానికి కూడా అద్భుతంగా పనిచేస్తాయి. తులసి నీటిని రోజూ తాగడం లేదా తులసి ఆకులను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల రక్తంలోని విషపదార్థాలు తొలగిపోయి, చర్మం స్వచ్ఛంగా మరియు ప్రకాశవంతంగా కనిపిస్తుంది. తులసిలోని విటమిన్ C, యాంటీఆక్సిడెంట్లు మొటిమలు మరియు చర్మ ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. తులసి ఆకులను గుండ్రంగా రుద్ది ముఖంపై రాసుకోవడం వల్ల కూడా చర్మం మెరుగుపడుతుంది. తులసి ఆకులు శ్వాసకోశ సమస్యలకు సహజ ఔషధంగా పనిచేస్తాయి. రోజూ ఉదయం తులసి నీటిని తాగడం లేదా ఆకులను తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు, ఆస్తమా మరియు బ్రాంకైటిస్ వంటి సమస్యలు తగ్గుతాయి. తులసిలోని యాంటీమైక్రోబియల్ మరియు యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు శ్వాస మార్గాలను శుభ్రపరుస్తాయి మరియు శ్వాసను సులభతరం చేస్తాయి. తులసి ఆకులను నమలకుండా మింగడం లేదా నీటి రూపంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఆకులలో ఉండే స్వల్ప మొత్తంలో మెర్క్యూరీ దంతాలకు హాని కలిగించవచ్చు. డయాబెటిస్ మందులు తీసుకునే వారు తులసిని అధికంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు చాలా తక్కువగా పడిపోయే ప్రమాదం ఉంది, కాబట్టి వైద్య సలహా తీసుకోవాలి. అలాగే, తులసి అలెర్జీ ఉన్నవారు దీనిని నివారించాలి.

## గుమ్మడికాయ బెనిఫిట్స్ తెలిస్తే అస్సలు వదలరు!



గుమ్మడికాయ ఈ పేరు చెప్పగానే చాలా మందికి దిష్టి కోసం వాడుతారని గుర్తుకు వస్తుంది. చాలా మంది ఈ గుమ్మడి కాయను గుమ్మానికి వేలాడదీస్తుంటారు. అలాగే కొందరు వడియాలు, హల్వ వంటివి తయారు చేస్తుంటారు. అయితే, ఈ గుమ్మడి కాయ తినటం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి బూడిద గుమ్మడికాయ అద్భుతంగా పనిచేస్తుంది.గుమ్మడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వివిధ రకాల సమస్యలను సులువుగా తొలగిస్తుంది. గుమ్మడికాయలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తి పెరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. గుమ్మడికాయలో కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వలన శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. గుమ్మడికాయను తరచూ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుమ్మడికాయలో విటమిన్లు ఎ,సి, ఈ, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడికాయలో విటమిన్ ఎ కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన కంటి ఆరోగ్యం మెరుగవుతుంది, వయస్సు సంబంధిత కంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్లు గుమ్మడికాయలో అధికంగా ఉంటాయి. దీని వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్, పొటాషియం మరియు విటమిన్ సి కంటెంట్ గుమ్మడికాయలో అధికంగా ఉంటుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటీన్ ఎక్కువగా ఉంటాయి. గుమ్మడికాయ తినడం వల్ల కణాల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుమ్మడికాయను తినడం వల్ల సెరోటోనిన్, మెలటోనిన్ ఉత్పత్తి అవుతాయి. ఇవి నిద్ర నాణ్యతను పెంచుతాయి. గుమ్మడికాయ తింటే నిద్రలేమి ఉండదు. గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సాయపడతాయి.

గుమ్మడికాయలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్స్ నుంచి దూరంగా ఉంచుతుంది. గుమ్మడికాయ తింటే చర్మం ముడతలు తగ్గుతాయి.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యం..

### రోజూ పరగడుపున తీసుకోవడం మర్చిపోకండి..!



పసుపు నెయ్యి కలిపి తినడం వల్ల ఎన్ని లాభాలో తెలుసా..? పసుపును ఈ ఒక్క వస్తువుతో ఖాళీ కడుపుతో తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. మనం ఉదయం ఖాళీ కడుపుతో తీసుకునే కొన్ని ఆహారాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పసుపు రుచికి మాత్రమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే నెయ్యి వంటలకు రుచిని ఇస్తుంది. ఈ రెండింటినీ కలిపి ప్రతి రోజు ఖాళీ కడుపుతో తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు. ఉదయం ఒక చెంచా నెయ్యి, కొంత సేంద్రీయ పసుపుతో రోజును ప్రారంభించడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. నెయ్యి జీర్ణవ్యవస్థను మెరుగ్గా ఉంచుతుంది. కడుపులోని లోపలి పొరను రక్షిస్తుంది. ఇది పిత్తరసం ఉత్పత్తిని పెంచుతుంది. పసుపు ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం సమస్యలు తగ్గుతాయి. చాలా మందికి కీళ్ల నొప్పులు సాధారణ సమస్యగా మారాయి. దీనికి సహజమైన పరిష్కారంగా నెయ్యి, పసుపు మిశ్రమం ఉపయోగపడుతుంది. ఈ మిశ్రమం కీళ్ల మధ్య ఏర్పడే ఘర్షణను తగ్గించి నొప్పిని తక్కువ చేస్తుంది. నెయ్యి సహజ నూనెలా పనిచేసి కీళ్ల కదలికను సులభతరం చేస్తుంది. అంతేకాకుండా నెయ్యి ద్వారా విటమిన్ డీ శరీరంలో బాగా శోషించబడుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ గుణం కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని వల్ల శరీరంలోని వాపు తగ్గి కీళ్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీర శ్రమ తక్కువగా ఉండటం, పోషకాహార లోపం వల్ల ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనివల్ల అంతర్గతంగా మంటలు పెరుగుతాయి. ఈ సమయంలో ఖాళీ కడుపుతో నెయ్యి పసుపు మిశ్రమం తినడం వల్ల మంటలు తగ్గుతాయి. ఇందులో బ్యూటిరేట్ అనే ఫ్యాటీ యాసిడ్ మంటను నియంత్రిస్తుంది. పసుపులోని కర్కుమిన్ శరీర అవయవాలలో ఏర్పడే ఇన్ఫ్లమేటరీ కణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది. పసుపు, నెయ్యితో కలిపి తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. నెయ్యిలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది శ్లేష్మ పొరలను రక్షిస్తుంది. పసుపు యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో రోగాల నుండి రక్షణ కలిగిస్తుంది. నెయ్యి, పసుపు కలయిక నాడీ వ్యవస్థపై ప్రశాంతంగా పనిచేస్తుంది. నెయ్యిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం సెరోటోనిన్‌గా మారి నిద్ర నియంత్రణలో సహాయపడుతుంది. అలాగే, పసుపులో ఉండే కర్కుమిన్ మెదడులో ఏర్పడే వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రెండింటి కలయిక శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి నాణ్యమైన నిద్రకు తోడ్పడుతుంది.

## డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచే ఈజీ ఎక్సర్‌సైజెస్..!



మధుమేహం, డయాబెటిక్, షుగర్.. పేరు ఏదైనా సరే ఇప్పుడు ఇది ఒక సాధారణ అనారోగ్య సమస్యగా మారిపోయింది. ప్రతి పది మందిలో సుమారు 8 మంది రక్తంలో చక్కెర వ్యాధితో ఇబ్బందిపడుతున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా మధుమేహం చాప కింద నీరులా చాలా మందిని వెంటాడుతోంది. షుగర్ బాధితులు ఏది తినాలన్నా భయపడాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. శరీరంలో షుగర్ లెవల్స్ పెరిగితే అది తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తుంది.

అందుకే డయాబెటిక్ బాధితులు సమతుల్య జీవనశైలి పాటింటాలి. పోషకాహారం తీసుకోవాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ.. రోజూ మెడిసిన్ తీసుకోవాల్సి ఉంటుంది. వాకింగ్: డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో వాకింగ్ ఎంతో దోహదం చేస్తుంది. రెగ్యులర్‌గా వాకింగ్ చేయడం వలన గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. పైగా వాకింగ్ అనేది చాలా సులభమైన ఎక్సర్‌సైజ్. వాకింగ్ చేయడానికి ఎలాంటి సాధనాలు అవసరం లేదు. ఎక్కువగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. ఇది కండరాలను స్ట్రాంగ్‌గా చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. స్ట్రెంత్ ట్రైనింగ్: స్ట్రెంత్ ట్రైనింగ్ వలన కండరాలు బలంగా ఉంటాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపర్చడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది. శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. స్ట్రెంత్ ట్రెయినింగ్ లేదా రెసిస్టెన్స్ ట్రెయినింగ్ అంటే వెయిట్స్‌ని లిఫ్ట్ చేయడం. రెగ్యులర్‌గా వెయిట్ ట్రెయినింగ్ చేసే వాళ్ళకి హార్ట్ డిసీజ్, కాన్సర్ డెవలప్ అయ్యే రిస్క్ తక్కువగా ఉంటుందట. స్విమ్మింగ్: ఇది ఒక అద్భుతమైన ఏరోబిక్ వ్యాయామం. ఇది మొత్తం శరీరానికి ఒకేసారి ఎక్సర్ సైజ్ అవుతుంది. అందుకే ఈత ఒక ఫుల్ బాడీ వర్కౌట్ అంటారు.. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది. ఈత కొట్టడం వల్ల శరీర కండరాలు బలపడతాయి. మీ శరీర ఫిట్‌నెస్ మెరుగుపడుతుంది. ఇది బరువును నియంత్రించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. సైక్లింగ్: సైక్లింగ్ చేయడం వలన గుండె పనితీరు మెరుగవుతుంది, కాళ్లు ధృడంగా ఉంటాయి. బ్లడ్ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది. సైకిల్ తొక్కడం వల్ల ఎముకలు, కండరాలు బలోపేతం అవుతాయి. నెలసరి నొప్పులు తగ్గుతాయి. కీళ్ల నొప్పులను తగ్గించడం, ఆర్థరైటిస్ వంటి సమస్యలను తగ్గించడం సైకిల్ తొక్కడం వల్ల కలిగే ఉపయోగాలు. యోగా: యోగా చేయడం వలన ఫ్లెక్సిబిలిటీ మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగవుతాయి. యోగా చేయడం వల్ల శరీరానికి నూతనోత్సాహం కలుగుతుంది. ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా వుండేట్లు చేస్తుంది. యోగా చేయడం వల్ల రక్తపోటు కూడా అదుపులో వుంటుంది. ఆరోగ్యకరమైన జీవితానికి యోగా ఎంతో సహాయపడుతుంది.

## భోజనం తర్వాత రోజు

రెండు యాలకులు తింటే..!



యాలకులు భారతీయ వంటకాలలో అత్యంత విరివిగా ఉపయోగించే సుగంధ ద్రవ్యాలలో ఒకటి. యాలకులు రుచికరమైనవి మాత్రమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. ప్రతి రోజూ రెండు యాలకులు తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్యకరమైన లాభాలు అందవచ్చు. యాలకులు యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, మరియు డిటాక్సిఫైయింగ్ లక్షణాలు కలిగి ఉండటం వల్ల శరీరాన్ని రక్షించడంలో మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాలకులలో ఉన్నటువంటి ఆల్కలైన్ ప్రభావం వలన ఎసిడిటీ తగ్గుతుంది, ఛాతిలో నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, యాలకులలో పుష్కలంగా ఉంటాయి. దీని వలన కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి,గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. యాలకులను రెగ్యులర్‌గా తీసుకోవడం వలన కేలరీలు కరిగిపోతాయి, జీర్ణశక్తి పెరుగుతుంది. శరీర బరువు నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు యాలకులలో సమృద్ధిగా ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. భోజనం తర్వాత యాలకులు నమలడం వలన నరాలకు మంచి విశ్రాంతి లభిస్తుంది, ఒత్తిడి తగ్గుతుంది. దీని వల మంచి నిద్ర కలుగుతుంది. యాలకులలోని యాంటీమైక్రోబాక్టీరియల్ గుణాల వలన ఓరల్ బాక్టీరియాతో పోరాడే శక్తి లభిస్తుంది, దీని వలన తాజా శ్వాస లభిస్తుంది. యాలకులు తినడం వల్ల మూడ్ మెరుగుపడుతుంది. యాలకులు శరీర జీవక్రియలను నెమ్మదిగా పెంచుతాయి. రోజు రెండు యాలకులు తినడం వలన జీర్ణ ఎంజైముల ఉత్పత్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో ఉండే థర్మోజెనిక్ గుణాలు శరీరంలో క్యాలరీలను సమర్థంగా కరిగించేస్తాయి. రాత్రివేళ యాలకులు తింటే బరువు తగ్గడానికి దోహదపడతాయి. యాలకులు చర్మం, జుట్టు విషయంలోనూ మేలుచేస్తాయి. వీటిలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో చర్మం మెరిసేలా కాంతివంతంగా తయారవుతుంది. యాంటి బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలపై పోరాడతాయి. యాలకుల్లో ఉండే పోషకాలు జుట్టును బలంగా చేస్తాయి. చుండ్రును నివారిస్తాయి.

## చూయింగ్ గమ్ నమిలే అలవాటుందా..?



ఈ రోజుల్లో చాలా మంది చూయింగ్ గమ్ నమలడం అలవాటు చేసుకుంటున్నారు.. కానీ దానిని నమలడం ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో మీకు తెలుసా..? అవును.. ఇది ప్లాస్టిక్ లాగానే సింథటిక్ పదార్థాలను కలిగి ఉంటుంది. అయితే, వాటిని తినడానికి సురక్షితమైనవిగా భావిస్తారు.. వాటిని మింగకూడదు. ఇవి నమలడానికి మాత్రమే తయారు చేయబడ్డాయని నిపుణులు చెబుతున్నారు.చూయింగ్ గమ్.. ఈ రోజుల్లో గమ్‌ను చాలా మంది నమలడానికి ఇష్టపడతున్నారు. ఇది ఓ రొటీన్ అలవాటు కూడా.. కొంతమందికి ఇది మౌత్ ఫ్రెషనర్.. మరికొందరికి ఇది తీపిని కలిగిస్తుంది.. కానీ మీకు కూడా చూయింగ్ గమ్ నమలడం అలవాటు ఉంటే జాగ్రత్తగా ఉండాలంటున్నారు వైద్య నిపుణులు.. చూయింగ్ గమ్ తినడం ఆరోగ్యానికి హానికరమని పేర్కొంటున్నారు. ఇది ప్లాస్టిక్ లాగానే సింథటిక్ పదార్థాలను కలిగి ఉంటుంది. అయితే, దీనిని చాలా మంది సురక్షితమైనవిగా భావిస్తారు.. కానీ.. దాని సారాన్ని మింగకూడదు. ఇవి నమలడానికి మాత్రమే తయారు చేయబడ్డాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి చూయింగ్ గమ్ ఒక సాగే, జిగురు పదార్థం.. నమలడానికి రూపొందించబడింది. కానీ మ్రింగడానికి కాదు. ఆధునిక చూయింగ్ గమ్.. గమ్ బేస్, స్వీటెనర్లు, రుచులు.. రంగులతో కూడి ఉంటుంది. ఇది మరింత హానికరం.

# సినిమా



## యూత్‌ని ఆకట్టుకునేలా 'వర్జిన్ బాయ్స్' టీజర్

'వర్జిన్ బాయ్స్' టీజర్ విడుదలైంది. గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీలో శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షుల, సుజిత్ కుమార్, అభిలాష్‌లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దరపునేని నిర్మాణంలో రాజ్‌గురు ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందింది. టీజర్‌లో యూత్‌ఫుల్ ఎనర్జీ, కలర్‌ఫుల్ విజువల్స్, ఫ్రెష్ వైబ్స్ ఆకట్టుకుంటున్నాయి. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌కు జోష్‌ను జోడించగా, వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఎనర్జిటిక్‌గా ఉంది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ టీజర్‌ను క్రిస్పీగా, ఆకర్షణీయంగా మలిచింది. గీతానంద్, మిత్రా శర్మ కెమిస్ట్రీ టీజర్‌లో హైలైట్‌గా నిలుస్తుంది. హాస్యం, రొమాన్స్, ఎమోషన్స్‌తో నిండిన ఈ కథ ఆధునిక రిలేషన్‌షిప్స్‌ను సరికొత్త శైలిలో చూపించనుంది. బిగ్ బాస్ ఫేమ్ శ్రీహాన్ కామెడీ టైమింగ్, క్యారెక్టర్ టీజర్‌లో సందడి చేస్తున్నాయి, ఇంకా ఎక్కువ ఫన్‌ను సినిమాలో ఆశించవచ్చని తెలుస్తోంది. డైలాగ్స్, సీన్స్‌లో ఫన్ ఎలిమెంట్స్ యూత్‌ను ఆకర్షిస్తున్నాయి. ఈ సమ్మర్‌లో 'వర్జిన్ బాయ్స్' థియేటర్లలో యూత్‌ను అలరించే ఫుల్ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని మేకర్స్ ధీమాగా ఉన్నారు. నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ, "'వర్జిన్ బాయ్స్' యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. గతంలో వచ్చిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్స్‌ను మించేలా, రొటీన్‌కు భిన్నంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. యూత్ ఈ సినిమాతో తప్పకుండా రిలేట్ అవుతారు," అని అన్నారు.




## మన వ్యతిరేక దేశాలకు వెళ్లకండి

### హీరో నిఖిల్ సిద్ధార్థ్

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ప్రస్తుతం స్వయంభూ మూవీలో నటిస్తున్నారు. ఈ మూవీలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే నిఖిల్ తాజాగా చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ అదేంటో చూసేద్దాం. ఇండియా–పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో నిఖిల్ సిద్ధార్థ్ ట్వీట్ చేశారు. పాక్‌కు మద్దతుగా టర్కీ నిలవడంపై నిఖిల్ ఫైరయ్యారు. ఇకపై ఎవరూ కూడా టర్కీని సందర్శించవద్దని భారతీయులను కోరారు. టర్కీలో భారతీయులు ప్రతి సంవత్సరం బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తారని.. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే దేశాల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. విహారయాత్రల కోసం అలాంటి దేశాలకు మనం వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. పాక్‌తో తాము సత్సంబంధాలు కొనసాగిస్తామని టర్కీ ప్రెసిడెంట్ ఎర్గోడాన్ చేసిన కామెంట్స్‌పై ఓ నెటిజన్స్ పోస్ట్ చేశాడు. దీనిపై టాలీవుడ్ హీరో నిఖిల్ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా–పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. ఆ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతుగా టర్కీతో పాటు చైనా కూడా సాయం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే టర్కీ యాపిల్స్‌ను సైతం దిగుమతి చేసుకోవడం ఆపేశారు.

## ఉస్తాద్ భగత్ సింగ్‌పై క్రేజీ అప్‌డేట్.. చిత్రంలో పవన్ ఏ పాత్రలో కనిపించనున్నారంటే..!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాజకీయాలతో బిజీగా ఉన్నాడు. అయితే గతంలో తాను కమిటైన సినిమాలు కొన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు తాను అంగీకరించిన ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన పవన్, ఇక 'ఓజి'ని కూడా వీలైనంత త్వరగా ముగించే పనిలో ఉన్నాడు. వెంట వెంటనే డేట్స్ కేటాయించి తన సినిమాలను పూర్తి చేయాలని చూస్తున్నాడు. మరోవైపు పవన్ కళ్యాణ్ %–% హరీష్ శంకర్ కాంబినేషన్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం రూపొందనుంది. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత వారిద్దరి కాంబోలో రాబోతున్న ఈ చిత్రంపై అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ కోసం పవన్ సెట్‌లో అడుగు పెట్టబోతున్నారన్న వార్త బయటకు రావడంతో ఎప్పుడు ఈ చిత్రం మొదలు పెడతారని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ షూటింగ్ జూన్ 12 నుండి ప్రారంభం కానుందని అంటున్నారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో 2026 ఫస్ట్ హాఫ్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ చిత్రానికి కూడా పవన్ భారీగా డేట్స్ కేటాయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ–ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడుగా జరుగుతున్నాయట. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయం ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో తమిళ హిట్ తేరి రీమేక్‌గా ఈ చిత్రం రూపొందుతుందని వార్తలు రాగా, ఇప్పుడు హరీష్ శంకర్ స్క్రిప్ట్‌లో సీరియస్ మార్పులు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ఒక సైనికుడి హీరోయిజం, దేశభక్తితో కూడిన కథని రాస్తున్నాడని ఫిలిం నగర్ లో జోరుగా చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్ రియల్ లైఫ్ జనసేన ఇమేజ్‌ని, సైనికుడి పాత్రతో మిక్స్ చేసి, డైలాగ్స్‌లో రాజకీయ సెటైర్లు, మాస్ ఎలిమెంట్స్‌ని జోడించి ఫ్యాన్స్‌కి పిచ్చెక్కిపోయేలా హరీష్ శంకర్ కసరత్తులు చేస్తున్నాడట. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటించనుంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.





## 'పెద్ది' గురించి చెప్పి హైప్ పెంచిన రామ్ చరణ్

రామ్ చరణ్ మైనపు విగ్రహం.. రీసెంట్ గా లండన్ లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కోసం కుటుంబంతో కలిసి చరణ్ అక్కడికి వెళ్లాడు. విగ్రహావిష్కరణ పూర్తి కాగానే యూకేలోని తన అభిమానులని కలిసి ముచ్చటించాడు. 'పెద్ది' విశేషాలు చెప్పి హైప్ పెంచేశాడు. అభిమానులతో మాట్లాడిన చరణ్.. 'పెద్ది' సినిమా రంగస్థలం కంటే గొప్పగా ఉండబోతుంది. మామూలుగా అన్ని సినిమాలకు ఇలా చెప్పను. కానీ ఈసారి రాసిపెట్టుకోండి' అని చెప్పాడు. దీంతో అక్కడున్న ఫ్యాన్స్ అరిచి గోలగోల చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇదివరకే రిలీజ్ చేసిన 'పెద్ది' గ్లిం?ప్స్ కి మంచి రెస్పాన్స్ వస్తోంది. మరీ ముఖ్యంగా చివరలో వచ్చే క్రికెట్ షాట్ అందరికీ తెగ నచ్చేసింది. ఈ సందర్భంగా లండన్ లో ఫ్యాన్స్.. ఓ బ్యాట్ ని రామ్ చరణ్ కి బహుకరించారు. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. బుచ్చిబాబు దర్శకుడు కాగా.. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది.

# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

-మొదటిపేజీ తరువాయి

కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు... ఇప్పటికే ఆమోదం తెలిపి ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రోగ్రెస్ వివరించాలి' అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై సిఎం చంద్రబాబు మాట్లాడుతూ టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, రూముల కొరత ఉంది. పెద్దఎత్తున హోటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యం. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. కారవాన్స్‌కు సంబంధించి పాలసీని కూడా సిద్దం చేసి అమల్లోకి తేవడం ద్వారా కొత్త పర్యాటకులకు కొత్త అనుభూతి కలుగుతుంది. తద్వారా పర్యాటక ఆదాయం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా దేవాలయాలకు వచ్చే వారికి మంచి వసతి అనేది చాలా ముఖ్యం. కుటుంబాలతో వచ్చే వారు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతారవణంలో ఉండాలి అనుకుంటారు. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యం పెంచే చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. అదే విధంగా గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్వహిస్తున్న హారతుల కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక శోభ పెంచేలా చేపట్టాలి' అని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామికరంగంపై మాట్లాడుతూ... 'వ్యవసాయ వ్యర్ధాలను కొన్ని చోట్ల తగలబెడుతున్నారు... దీన్ని నివారించాల్సి ఉంది. చిన్నచిన్న ప్లాంట్ల ద్వారా అగ్రికల్చర్ వేస్ట్‌ను సర్క్యులర్ ఎకానమీగా మార్చాలి. అగ్రికల్చర్ వేస్ట్‌ను సద్వినియోగం చేసుకునే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి' అని సిఎం సూచించారు. 6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.



**ప్రాజెక్టులు ఇలా..**

ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్ లో డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా – రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా – రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు, పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా – రూ.1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు, బ్లూ

జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు, జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

**టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్..**

రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా – రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు, మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా – రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు, ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా – రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు.

ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్.. వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా – రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు, అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా – రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు.

**ఎనర్జీ డిపార్ట్‌మెంట్..**

నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా – రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు, దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు, ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా – రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు, బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు.

**టూరిజం డిపార్ట్‌మెంట్..**

బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి – రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు, స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి – రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు,

వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం – రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు.

ఐటీ డిపార్ట్‌మెంట్..

డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు, సెన్స్‌రెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా – రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.

# 'వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందనే భయం

గుంటూరు: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రం తిరోగమనంలో సాగుతోందిన మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకురాకపోగా, ఉన్న పరిశ్రమలపై కుట్రలు చేస్తూ, వారిని రాష్ట్రం వదిలి పారిపోయేట్లుగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న సజ్జన్ జిందాల్, నేడు వికాట్ ఫైనాన్స్ సెక్రటరీ గోవిందప్ప బాలాజీ వరకు ఈ వేధింపులు కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు. ఏడాది కూటమి పాలన రాష్ట్ర ప్రజలకు చీకటి రోజులనే మిగిల్చిందని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే... గత వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక విధానాలు, ప్రజల కొనుగోలుశక్తి, రెవెన్యూ ఆదాయం, మూలధన పెట్టుబడి అంశాల్లో గణనీయమైన ప్రగతిని సాధించింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావోస్తోంది. ఈ ఏడాది పాటు చంద్రబాబు పాలనను చూస్తే బాధ కలుగుతోంది. ఎన్నికలకు ముందు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారు. సంపదను సృష్టించి, ప్రజల ఆదాయాలను పెంచడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేస్తానంటూ నమ్మించారు. కానీ ఆయన పాలనను చూస్తే దయనీయమంగా కనిపిస్తోంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్ జగన్‌పై ఏ విధంగా బురదచల్లాలి, ఏ విధంగా ఆయన వ్యక్తిత్వహననం చేయాలి, వైఎస్సార్‌సీపీ నాయకులపై కేసులు ఎలా బనాయించాలి, పోలీసులను ప్రయోగించి ఎలా వేధించాలనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. చంద్రబాబు తన మొత్తం సమయాన్ని రెడ్ బుక్ రాజ్యాంగం అమలు కోసమే వినియోగిస్తున్నారే తప్ప రాష్ట్రం గురించి, ప్రజల బాగోగుల గురించి కాదు.

**వికాట్ ఫైనాన్స్ సెక్రటరీ గోవిందప్ప బాలాజీపై తప్పుడు కేసులు**

లేని మద్యం కేసును రంగంలోకి తీసుకువచ్చి, దానిలో వైఎస్ జగన్‌కి సన్నిహితులైన వారందరినీ బాధ్యులుగా చూపి, ఒక పథకం ప్రకారం కక్ష సాధింపులకు చంద్రబాబు తెగబడ్డారు. దీనిలో భాగంగానే అంతర్జాతీయ సంస్థ వికాట్‌లో ఫైనాన్స్ సెక్రటరీగా పనిచేస్తున్న గోవిందప్ప బాలాజీని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. వికాట్ అనే సంస్థ 165 సంవత్సరాల కిందట ప్రారంభించిన సిమెంట్ కంపెనీ. యూరప్‌లోనే పేరు ప్రఖ్యాతలు సాధించిన ఈ సంస్థ 1967లో ప్రారంభమైంది. ఈ సంస్థ 2024లో మొత్తం 44,316 కోట్ల రూపాయలు సిమెంట్ అమ్మకాల ద్వారా ఆర్జించిందంటే ఎంత బలమైన సంస్థో అర్థం చేసుకోవచ్చు. వైఎస్ జగన్ భారతీ సిమెంట్స్‌ను వరల్డ్ ఫస్ట్‌క్లాస్ టెక్నాలజీతో ప్రారంభించారు. దానిని 2010లో ఈ వికాట్ కంపెనీ టేకోవర్ చేసింది. 51 శాతం వాటాలు దీనికి ఉన్నాయి. ఈ వికాట్ కంపెనీనికి బాలాజీ గోవిందప్ప ఫుల్‌టైం ఫైనాన్స్ సెక్రటరీ. కేవలం వైఎస్ జగన్ ప్రారంభించిన కంపెనీలో ఈయన పనిచేస్తున్నారనే కారణంతోనే లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి, దానిలో ఆయనను ఇరికించి, ఆయనను జైలుకు పంపారు. చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలకు ఈ అరెస్ట్ ఒక ఉదాహరణ. అలాగే సజ్జన్ జిందాల్ భారతదేశంలోనే పెద్ద వ్యాపార దిగ్గజం. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభించి, పనులు ప్రారంభించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒక సెకెండ్ గ్రేడ్ సినిమా ఆర్టిస్టును అడ్డం పెట్టుకుని జిందాల్‌ను వేధింపులకు గురి చేశారు. ఇవి తట్టుకోలేక జిందాల్ కడప నుంచి వెళ్లి మహారాష్ట్రలో మూడు లక్షల కోట్ల



రూపాయల పెట్టుబడులు పెట్టారు. అలాగే ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులపై కేసులు పెట్టారు. ఒక డీజీపీ ర్యాంక్‌లో ఉన్న పోలీస్ అధికారిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఇలా వైఎస్ జగన్‌పై కోపంతో, మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందనే భయంతో పారిశ్రామి కవేత్తలను చంద్రబాబు భయపెట్టాలని చూస్తున్నారు.

**కూటమి నేతల అరాచకాలతో పారిశ్రామికవేత్తలు బెంబేలు**

మరోవైపు కూటమి పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు పారిశ్రామికవేత్తలపై మామూళ్ల కోసం దాడులు చేస్తున్నారు. తాడిపత్రిలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ పై బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఫిర్యాదులు చేశారు. తనకు రౌడీ మామూళ్ళు ఇవ్వడం లేదని కంపెనీకి ముడిసరుకుని ట్రాన్స్‌పోర్ట్ చేసే సంస్థలను ఇబ్బంది పెట్టారు. దీనితో సిమెంట్ ప్లాంట్‌నే మూసేసే పరిస్థితి వచ్చింది. ఒకవైపు ప్రధానమంత్రి మన దేశంలోనే మేకిన్ ఇండియాలో భాగంగా అన్నీ ఉత్పత్తి చేసుకోవాలని చెబుతుంటే, అదే బీజేపీకి చెందిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తనకు రౌడీ మామూళ్ళు ఇవ్వడం లేదని ఏకంగా అల్ట్రాటెక్ సిమెంట్ ప్లాంట్‌నే మూయించే ప్రయత్నం చేశారు. ఇలా చేస్తుంటే పరిశ్రమలు వస్తాయా? గండికోట ప్రాంతంలో ఆదానీ హైడ్రోపవర్ పైనా బీజేపీ ఎమ్మెల్యే, ఆయన సోదరుడు తమకే మొత్తం కాంట్రాక్ట్‌లు ఇవ్వాలని ఆ కంపెనీ కార్యాలయంపైనే దాడి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఏపీలో ఏ పరిశ్రమ అయినా సరే కూటమి ఎమ్మెల్యేలకు కప్పం కట్టాల్సిందే, లేనిపక్షంలో ఆ సంస్థలు పనిచేయవు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. పల్నాడులోని గురజాడలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తాను ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేశానని, ఆ డబ్బును భవ్య, చెట్టినాడు సిమెంట్ ప్లాంట్లు చెల్లించాలంటూ వారిని వేధించడంతో ఈ రెండు సిమెంట్ కంపెనీలు మూతపడ్డాయి. శ్రీకాకుళంలోని యూబీ బీర్ తయారీ ఫ్యాక్టరీపై నడికుదిటి ఈశ్వర్‌రావు అనే బీజేపీ ఎమ్మెల్యే బీర్ రవాణా చేసే ఒక్కో లారీకి వెయ్యి రూపాయలు ఇవ్వాలని బెదిరించాడు. ఈ లెక్కన నెలకు రూ.1.50 కోట్లు వారి నుంచి డిమాండ్ చేశాడు. పదివేల కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న యూబీ సంస్థపై ఇలాంటి వేధింపులకు పాల్పడటంతో ఆ సంస్థ ఎలా ఈ రాష్ట్రంలో కొనసాగుతుంది? జాతీయ రహదారుల కాంట్రాక్ట్‌ల కోసం బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌లు పోటీపడి కొట్టుకునే పరిస్థితికి వచ్చారు. దాల్మియా సిమెంట్‌పై చంద్రబాబు కక్షసాధింపు ప్రారంభించారు. ఇప్పటి వరకు రూ.793 కోట్ల రూపాయలు జప్తు చేసే కార్యక్రమం చేశారు. టీవీ9 ను లొంగదీసుకోవాలని మైహోం రామేశ్వరరావుకు చెందిన సిమెంట్ కంపెనీకి గనుల నుంచి ముడిసరుకుని రానివ్వకుండా వేధిస్తున్నారు.

**అసమర్ధ పాలనతో ప్రగతి శూన్యం**

చంద్రబాబు అద్భుతమైన సంపద సృష్టిస్తాను, పరిశ్రమలను తీసుకువస్తాను అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. ఐదేళ్ల పాటు మంచి పాలనను అందించిన వైఎస్ జగన్ కాదని ఒక దుర్మార్గమైన పాలనను అనుభవిస్తున్నామని నేడు అన్ని వర్గాలు ఆవేదన చెందుతున్నారు. కాగ్ లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రం తిరోగమనంలో ఉందని తెలుస్తుంది. 2023–24లో వచ్చిన ఆదాయం కంటే 2024–25లో వచ్చిన ఆదాయంలో తగ్గుదల రూ.5520 కోట్లు. ఇదేనా చంద్రబాబు సంపద సృష్టించడం? ఆయన సంపద పోగొడుతున్నాడు. అమ్మకపన్ను, స్టాంప్ డ్యూటీ చూస్తే 2024–25లో అంతకు ముందు ఏడాదితో పోలిస్తే రూ.1,053 కోట్లు పడిపోయింది. రిజిస్ట్రేషన్లు లేవు, అమ్మకాలు లేవు, ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లింది. ఇదీ అనుభవజ్ఞుడైన చంద్రబాబు పాలన. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆదాయం అంతకు ముందు ఏడాదితో పోలిస్తే రూ.705 కోట్లకు పడిపోయింది. ఇక పన్నేతర ఆదాయానికి వస్తే 2024–25లో రూ.842 కోట్లు తగ్గింది. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో రావాల్సిన డబ్బు 2024–25లో రూ.14,563 కోట్లు తగ్గింది. మూలధన వ్యయం రూ.4,413 కోట్లకు తగ్గిపోయింది. విద్యా, వైద్యం, సంక్షేమం తదితరాలకు చేసిన వ్యయం రూ.4696 కోట్లు తగ్గింది. కాగ్ రిపోర్ట్ ప్రకారం వచ్చిన లెక్కలు ఇవి.

**హామీల అమలులో పూర్తి వైఫల్యం**

చంద్రబాబు ఎల్లోమీడియాను అడ్డం పెట్టుకుని గొప్పగా తమను తాము ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు ఏదీ? ఈ హామీలను అమలు చేయడానికి ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏడాదికి రూ.79,867 కోట్లు అవసరం. కానీ చంద్రబాబు బడ్జెట్‌లో కేటాయించింది చూస్తే రూ.7,282 మాత్రమే. దీనిలో ఖర్చు పెట్టింది రూ.865 కోట్లు మాత్రమే. చివరికి పెన్షన్లలోనూ మూడు లక్షల వరకు కోత పెట్టారు. ఉచిత బస్సు ఊసే లేదు. చివరికి తల్లికి వందనం కింద ఇచ్చేదానిని కూడా వాయిదాల ప్రకారం ఇస్తానంటున్నారు. గతంలో ఇలాగే రైతురుణమాఫీని కూడా ఎగ్గొట్టారు. ఇప్పుడు తల్లికి వందనంను కూడా ఇలాగే చేస్తున్నారు. ఇక నిరుద్యోగభృతి అమలు ఏమయ్యిందో తెలియదు. పాలన ద్వారా ప్రజలను మెప్పించి, మళ్ళీ అధికారంలోకి రావాలనే కోరికే చంద్రబాబుకు లేదు. చంద్రబాబ అసమర్ధ పాలనతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి, జీఎస్టీ వసూళ్ళు తగ్గిపోయాయి. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను తీవ్రంగా భ్రష్టు పట్టించారు. పోలీసులను రాజకీయ కక్ష సాధింపులకు వాడుకుంటున్నారు. పోలీస్ వ్యవస్థ ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రభుత్వాలు శాశ్వతం కాదు. నిబంధనల ప్రకారం పనిచేయాలి. ఇటీవలే చిలుకలూరిపేటలో సీఐ వ్యవహరించిన తీరును ప్రజలు గమనించారు. న్యాయస్థానాలు పోలీసుల తీరుపై చాలా ఘాటుగానే విమర్శిస్తున్నా స్పందించడం లేదు. ఐపీఎస్ ఆఫీసర్లు చట్టాల ప్రకారం వ్యవహరించకపోతే భవిష్యత్తులో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబడాలి. కూటమి ప్రభుత్వం ఏం చెబితే గుడ్డిగా దానిని అనుసరించుకుంటూ పోతే దానికి వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది. కొందరు అధికారులు చట్టాలను అతిక్రమిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు

## భూసర్వేతో చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం

-మొదటిపేజీ తరువాయి

భూసర్వే చిన్న, సన్నకారు రైతులకు, మహిళలు, ఎస్సీ ఎస్టీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో భూ రికార్డుల డిజిటలైజేషన్ సజావుగా జరిగేలా చూడాలి" అని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## మహిళల్లో అహల్య భాయి ధైర్యాన్ని నింపారు

-మొదటిపేజీ తరువాయి

మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో గమనించి వాటిపై ఆనాడే దృష్టి పెట్టారని అన్నారు. ఇవాళ(గురువారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకల ఏర్పాటుకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు మీనాక్షి లేఖీ, బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. మహిళల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అహల్య భాయి హోల్కర్ చట్టసవరణలు చేశారని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు. భర్తలు చనిపోయిన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భర్త ఆస్తిలో.. ఆ భార్యకు హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దళితులకు భూములు కేటాయించటం వారికీ సంక్షేమం అందించటంలో అహల్య భాయి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1795వ సంవత్సరం ముందే ఇవన్నీ చేశారంటే అహల్య భాయికు ఎంత ముందు చూపు ఉందో అర్ధమవుతుందని తెలిపారు. చేనేత రంగం వెనుకబడుతున్న పరిస్థితుల్లో మహేశ్వర్ అనే ప్రదేశంలో వారి ఉనికిని కాపాడారని అన్నారు. మహిళల్లో ధైర్యాన్ని అహల్య భాయి నింపారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అహల్య భాయి సేవా కార్యక్రమాల కోసం రాష్ట్ర ఖజానా నుంచి ఎప్పుడు ఒక్క రూపాయి తీసుకోలేదని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు మన దేశంలోని గుడులు గోపురాలపై దాడులు చేశాయని చెప్పారు. ఆలయాలను పరిరక్షించటానికి గర్భగుడి ఉండాలనే ఆలోచనలతో అహల్య భాయి నిర్మించారని అన్నారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం వరకు ఎన్నో ఆలయాలను అహల్యభాయి నిర్మించారని చెప్పారు. మణికర్ణిక ఘాట్లు వ్యాపారానికి ఉపయోగపడేలా ఒక ఆలోచనతో పరిపాలన ఉండేదని అన్నారు. ఇలాంటి చాలా గొప్ప నిర్ణయాలు ఆలోచనలతో అహల్య భాయి పాలన ఉండేదని చెప్పారు. ఇలాంటి వ్యక్తుల ఆలోచన ఆదర్శంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ఉద్ఘాటించారు. 11వ ఆర్థిక శక్తిగా ఉండే భారత్.. మోదీ హయాంలో 4వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని గుర్తుచేశారు. జపాన్ దేశం కంటే ఆర్థిక శక్తిగా ముందుండే రోజులు రాబోతున్నాయని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

**మహిళ సమాజం కోసం అహల్య భాయి కృషి: మీనాక్షి లేఖీ**

అహల్య భాయి ఒక మహిళగా సమాజం కోసం ఎంతగానో కృషి చేశారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి మీనాక్షి లేఖీ తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి లేఖీ మీడియాతో మాట్లాడారు. 30సంవత్సరాల పరిపాలనలో అహల్య భాయి వినూత్న ఆలోచనలతో మహారాష్ట్రను వికసిత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. పీశ్వాలకు ఉత్తర ప్రత్యుత్తరాలతో అహల్య భాయి చాతుర్యతను ప్రదర్శించారని చెప్పారు. మహిళ పీశ్వాలకు సైతం సమాధానం చెప్పి సమాజం కోసం అహల్య భాయి నిలబడ్డారని ఉద్ఘాటించారు. ట్రైబల్ మహిళల అభ్యున్నతి కోసం అహల్య భాయి ఆలోచనలు చేశారని తెలిపారు. కాశీ, రామేశ్వరం, శ్రీశైలం లాంటి దేవాలయాల నిర్మాణాలను అహల్య భాయి చేపట్టారని గుర్తుచేశారు. అహల్య భాయి దూర దృష్టితోనే మందిరాల పున:నిర్మాణాలు చేపట్టారని మీనాక్షి లేఖీ పేర్కొన్నారు.

## కడప రెడ్డమ్మ పగ తీర్చేసుకున్నారుగా

**కడప :** కడప జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి కసి తీర్చుకున్నారు. కడపలో ఫైర్ బ్రాండ్ లీడర్ గా మాధవి రెడ్డి గెలిచారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ ఆమె నిత్యం వార్తల్లో ఉంటున్నారు. కడప రెడ్డమ్మగా ఆమె దూకుడుతో వ్యవహరిస్తున్న తీరు కొన్ని సార్లు విమర్శలకు ఎదురవుతున్నప్పటికీ ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. మాధవి రెడ్డి కడప జిల్లాలో టీడీపీలో ఫైర్ ఉన్న లీడర్ గా ఎదుగుతున్నారు. కడప జిల్లా వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కావడంతో మాధవీ రెడ్డి కి టీడీపీ కూడా అదే స్థాయిలో ప్రయారిటీ ఇస్తుంది. పార్టీ అన్ని రకాలుగా అండగా నిలుస్తుంది. తాజాగా కడప మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించి తన పవర్ ఏంటో మాధవిరెడ్డి చూపించగలిగారువైసీపీకి, సురేష్ బాబుకు సానుభూతి వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే తాను అనుకున్నది సాధించడంలో మాధవి రెడ్డి ముందున్నారని మాత్రం చెప్పాలి. తాను శపథం చేసినట్లుగానే తనకు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో వేదికపై కుర్చీ ఇవ్వనందుకు చివరకు మేయర్ కుర్చీనే లాగేశారు. మున్సిపల్ నిబంధనలను అడ్డుపెట్టి మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించారు. మేయర్ సురేష్ బాబు తన కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్న సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులు అప్పగించారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా కడప మేయర్ సురేష్ బాబుపై వేటు వేసింది. దీంతో ఆయన కుర్చీ ఇవ్వనందుకు తన కుర్చీనే కోల్పోవాల్సి వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో కడప జిల్లాలోనూ తెలుగుదేశం పార్టీ ఏడు నియోజకవర్గాల్లో గెలిచింది. పది శాసనసభ నియోజకవర్గాలున్న కడప జిల్లాలో తొలిసారి కూటమి పార్టీలకు ఇంతటి పెద్ద స్థాయిలో విజయం లభించింది. గతంలో ఇన్ని స్థానాలను టీడీపీ ఎప్పుడూ గెలవలేదు. మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని సత్తా చాటింది.యితే కడప నియోజకవర్గంలో 1999లో గెలిచిన తర్వాత మళ్లీ టీడీపీ గెలిచింది 2024 లోనే. 1999 తర్వాత ఇక టీడీపీ అక్కడ గెలవలేదు. అంటే దాదాపు రెండున్నర దశాబ్దం కడప నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురలేదనే చెప్పాలి. ఈసారి మాత్రం మాధవి రెడ్డి గెలిచి తన సత్తాను చాటారు. దీంతో ఆమెకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా అది సాధ్యం కాలేదు.మాధవీ రెడ్డి భర్త కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి. తొలి నుంచి ఆయన కుటుంబం టీడీపీలోనే కొనసాగుతుంది. ఆర్థికంగా, సామాజికపరంగా బలమైన కుటుంబంగా పేరుంది. జగన్ సొంత జిల్లాలో అదీ కడపలో గెలవలేకపోయినా పార్టీ జెండాను రెడ్డప్పగారి కుటుంబం వదిలి పెట్టలేదు. ఈసారి మాత్రం తన సతీమణి మాధవరెడ్డికి టిక్కెట్ తెచ్చుకుని మరీ గెలిపించుకున్నారు. మాధవీ రెడ్డి గెలిచిన దగ్గర నుంచి స్పీడ్ గానే ఉన్నారు. కార్పొరేషన్ లో కుర్చీ కోసం చేస్తున్న గలాటా కూడా కొంత కాంట్రవర్సీగా మారినా ఆమె వెనక్కు తగ్గలేదు. కార్పొరేషన్ సమావేశంలోనే మాధవి రెడ్డి శపథం చేశారు. తనకు వేదికపై కుర్చీ వేయని నువ్వు కుర్చీలో ఉలా ఉంటావో చూస్తానంటూ వెళ్లిపోయారు. అనుకున్నట్లే మాధవి రెడ్డి అనుకున్నది సాధించారు.

**కాంట్రాక్టు పనులకు అప్పగించారని...**

మేయర్ ను సురేష్ బాబును ప్రభుత్వం తొలగించింది. మున్సిపల్ శాఖ నిబంధనలను ఉల్లంఘించి తమ బంధువులకు కాంట్రాక్టు పనులకు అప్పగించారన్న ఆరోపణలపై కడప మేయర్ సురేష్ బాబును ఆ పదవి నుంచి తొలగించింది. మున్సిపల్ చట్టాలను ఉల్లంఘించారని విచారణలో తేలిందని మున్సిపల్ శాఖ తెలిపింది.దీనిపై నోటీసులు ఇచ్చిన మున్సిపల్ శాఖ విచారణకు హాజరు కావాలని కోరింది. నిన్న సురేష్ బాబు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ శాఖ కార్యదర్శి ఎదుటహాజరయ్యారు. తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులకు అప్పగించారన్న ఆరోపణలపై ఆయనను తొలగిస్తూ నిర్ణయిం తీసుకున్నారు. ప్రభుత్వం సురేష్ బాబుపై అనర్హతవేటు వేసింది.

## బుగ్గన పార్టీ మారుతున్నారా..

కర్నూలు : వైసీపీ ప్రభుత్వంలో తిరుగులేని స్థాయిలో చక్రం తిప్పిన ఆర్థికశాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. వినిపించడం లేదు. 2024 ఎన్నికలలో బుగ్గన పరాజయం పాలయ్యారు. కర్నూలు జిల్లా డోన్ లో తెలుగుదేశం అభ్యర్థి కోట్ల విజయం సాధించారు. డోన్ లో తెలుగుదేశం జెండా ఎగరడం పదేళ్ల తర్వాత ఇదే తొలిసారి. చంద్రబాబు వ్యూహం ఫలించి కోట్ల విజయం సాధించారు. బుగ్గన పరాజయం పాలయ్యారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు ఆర్థిక శాఖ మంత్రిగా చక్రం తిప్పి, ఐదేళ్లూ వరుసగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన బుగ్గన ఆ ఓటమితో డోన్ లో అడ్రస్ లేకుండా పోయారు. అపర మేధావిలా అసెంబ్లీ లో వ్యవహరించిన ఆయన ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో తన వ్యాపార వ్యవహారాల కోసం జగన్‌కి హ్యాండ్ ఇచ్చే ఆలోచన చేస్తున్నారంట. అయితే కూటమి పార్టీలలో నో ఎంట్రీ బోర్డు పెట్టడంతో ఏం

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.